
JEE ADV. 2023
3907
పైగా ఐఐటి సీట్లు
నారాయణ విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139 పేజీలు : 10+4 వెల : 6.50



# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## JEE ADV. 2023 ఆల్ కేటగిరీ 200లోపు ర్యాంకులు

51 54 55 56 58 58 61 61 63 67 68

69 69 70 71 72 75 78 78 79 80 82

84 87 90 92 93 93 93 94 98 98 99

99 101 102 102 103 105 108 108 109 111 112

113 117 118 119 120 124 124 126 128 130 130

131 132 132 133 135 136 137 137 137 137 138

141 143 145 145 147 149 152 152 153 154 155

156 157 164 165 166 167 167 170 174 175 176


177 181 183 185 188 191 193

and many more...

**TOTAL SELECTIONS**

**3907**






వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 లోపు **20**

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 లోపు **108**

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 1000 లోపు **721**

JEE-MAIN / ADV. LONG TERM NEW BATCH COMMENCES ON **29-06-2023**

**NARAYANA**
EDUCATIONAL INSTITUTIONS

Scan above to find your nearest branch

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,TADEPALLIGUDEM, SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139 పేజీలు : 10+4 వెల : 6.50







వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# ఆధిపత్యం కోసమే అంతర్యుద్ధం


ఆధిపత్య పోరులో కొన్ని దేశాలు నలిగిపోతుంటే మరికొన్ని దేశాలు అగ్రరాజ్యాల విస్తరణకాంక్షకు తల్లడిల్లిపోతున్నాయి. సరిహద్దులను ఆక్రమించుకోవడం, అవసరమైతే ఏకంగా సరిహద్దులనే చెరిపేసి అక్కడ గ్రామాలు నిర్మించి మౌలికవసతులు ఏర్పాటుచేసుకోవడం వంటివి కొన్ని దేశాల నియంత పోకడలకు నిదర్శనంగా కనిపిస్తాయి. ఇపుడు ఈ విస్తరణ కాంక్షకుబలవుతున్న దేశాల్లో స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్న ప్రాంతాలు కూడా చేరడం గమనార్హం. ప్రత్యేకించి చైనా సరిహద్దుల చొరబాటువల్ల ఇపుడు ప్రత్యేకించి భారత్, టిబెట్, నేపాల్, తైవాన్ దేశాలకు ఎంతో ముప్పుగా పరిణమిస్తోంది. తైవాన్ ఎప్పటికీ మాభూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమపరం చేసుకుంటామని చైనా హెచ్చరికలు చేస్తూ డజన్లకొద్దీ యుద్ధవిమానాల విన్యాసాలు నిర్వహిస్తూ ఆదేశాన్ని భయపెడుతోంది. తైవాన్ ఆక్రమణ చర్యలకు దిగితే చైనాను ఏస్థాయికైనా ప్రతిఘటిస్తామని ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు హెచ్చరించాయి. అయినా కూడా చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షను కొనసాగిస్తూనే ఉంటుంది. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ నుంచి మొదలై తనకు సరిహద్దులుగా ఉన్న అన్ని దేశాలను ఆక్రమించుకునే దుశ్చర్యలకు ఒడిగడుతున్న చైనాపై ఇప్పటికీ ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఒక ముప్పుగానే పరిగణిస్తాయి. అయితే తమదేశంలో అంతర్భాగంగా ఉన్న ప్రాంతాలను ఎప్పటికీ వదులుకోబోమని, తమ ప్రాదేశిక ప్రాంతంపై తమకు హక్కులుంటాయని చైనా తన వాదనలు వినిపిస్తూ వస్తోంది. ఇలాంటి చర్యలు కొన్ని దేశాలకు సమస్యాత్మకంగా పరిగణమిస్తుంటే సూడాన్ వంటి దేశాలకు ఇపుడు దేశంలోనే రెండు వర్గాలపోరు తమకు జీవన్మరణ సమస్యగా మారిందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. దేశ మిలిటరీకి, ర్యాపిడ్ సపోర్టు ఫోర్సెస్ పేరుతోచేస్తున్న తిరుగుబాటుదారుల ముఠాలకు మధ్య జరుగుతున్న పోరు అక్కడి ప్రజలకు నిత్యం జీవన్మరణ సమస్యగా మారింది. ఇప్పటికే ఆదేశం నుంచి 22 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరో 5.28 లక్షలమంది ఇతర పొరుగుదేశాలకు తరలి వెళ్లిపోయి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. శరణార్థులుగా కొందరు, వలసజీవులుగా కొందరు వివిధ రంగాల్లో పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అధికార దాహం, పదవీకాంక్ష ఒకవైపు, సామ్రాజ్య విస్తరణ కాంక్ష మరోవైపు ఇపుడు ప్రపంచ దేశాలను ఒక పెద్ద సమస్యగా పట్టిపీడిస్తోంది. ఇపుడు సూడాన్‌లో అయినా అటుతైవాన్ ఇతర చిన్న దేశాలనైనా ఇదే సమస్య వెంటాడుతోంది. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ఇప్పటికే రెండువేల మందికిపైగా చనిపోయారు. ఓపక్క అమెరికా, సౌదీ మధ్యవర్తిత్వం చర్యలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. అనేకసార్లు కాల్పుల విరమణకు అంగీకారానికి వచ్చినా ఎక్కడా కూడా అమలుకాలేదు. ఆఫ్రికా దేశం అయిన సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ప్రజలే సమిధలైపోతున్నారు. మరోవైపు కెన్యాలో ఈ అంతర్యుద్ధం ముగింపుకోసం చర్చలు ప్రారంభించినా వాటి ఫలితం కూడా ఎక్కడా కనిపించడంలేదు. ఈ అంతర్యుద్ధం ప్రభావం పొరుగుదేశాలపై పడుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక సంక్షోభంతో ప్రజలు అలమటించిపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కొనలేని స్థాయికి చేరుకుంటున్నాయి. ప్రజల నిత్యజీవనం కడు దుర్భరంగా మారుతోంది. ఈ యుద్ధకాంక్ష కేవలం ఆధిపత్యం కోసమే అని నిష్కర్షగా చెప్పవచ్చు. నిర్దిష్టమైన షరతులకు లోబడి అధికార పంపిణీ అయినా జరగాలి. లేనిపక్షంలో శత్రు నిర్మూలన అయినా జరగాలి అన్నట్లుగా ఉంది ఇపుడు సూడాన్‌లో పరిస్థితి. సుమారు 25 మిలియన్ల మంది జనాభాకు ఇపుడు ఇతర దేశాల సాయం అవసరం అవుతోంది. ఆకలితో అలమటించలేక సమీపంలోని పొరుగు దేశాలకు పోవడమే వారికి లభించిన ఏకైక అవకాశంగా ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే సూడాన్ ఇపుడు విధ్వంసమైన దేశంగా మారింది. నిత్యావసర వస్తువుల కోసం ప్రజలు షాపులను దోపిడీచేస్తున్నారు. ఆసుపత్రులు మూతపడుతున్నాయి. కొన్ని మార్కెట్లు అయితే ఈ రెండు గ్రూపుల మధ్య ధ్వంసం అవుతున్నాయి. సూడాన్‌లో ఈ పరిస్థితులు తాళలేని సుమారు 1.49లక్షలమంది పొరుగుననే ఉన్న ఛాద్ దేశానికి వలసపోయారు. మరి కొందరు ఇప్పటికీ పోతూనే ఉన్నారు. సూడాన్‌లోని దార్ఫర్ నగరం అయితే ఇపుడు పూర్తిగా స్మశానంగా మారిందని అక్కడి పౌరులే చెపుతున్నారు. తమదేశంలో ఇపుడు జీవించే వసతులు లేవని రెండు గ్రూపుల కుమ్ములాటలో దుర్భర జీవితాలతో అక్కడ కొనసాగడం కష్టంగానే మారుతోందని అందువల్లనే పౌరులు సమీపంలోని దేశాలకు శరణార్థులుగా పోవడం లేదా వలసలుపోయి అక్కడే పనులు చేసుకుని బతకడం మేలని భావిస్తున్నట్లు పౌరహక్కుల సంఘాలు చెపుతున్నాయి. ఏది ఏమైనా అధికార దాహం, పదవీకాంక్ష ఎంతటి బరితెగింపుకైనా వెనుకాడదన్నది ఇపుడు సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణలు తేటతెల్లం చేస్తున్నాయి. అంతర్జాతీయ సమాజం మేలుకోకపోతే ఈ పరిణామాలు ప్రపంచ విపత్తుకు సైతం దారితీస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికైనా సూడాన్‌లోని రెండు గ్రూపులను ఒకవేదికపైకి తెచ్చి సర్దుబాటుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆ దిశగా లేకుంటే మరో ఉక్రెయిన్ యుద్ధంగా మారుతుంది. అగ్రరాజ్యాల విస్తరణ కాంక్షలను పక్కనపెడితే ఆర్థిక వనరులు అంతంతమాత్రంగా ఉండే సూడాన్ లాంటి దేశాల్లో కొనసాగుతున్న ఈ అంతర్యుద్ధం మరికొన్ని ప్రాంతాలకు విస్తరించకమానదు. ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారుతుందని చెప్పకతప్పదు.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

## ప్రజావాక్కు



### ప్రజాధనం దుర్వినియోగం!

ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కగానే ఖాతాలో డబ్బులు పడ్డాయేమో అని పేదప్రజలు బ్యాంకులచుట్టూ పనులు మానుకుని తిరుగుతున్నారు. అటు బ్యాంకు సిబ్బందికి సమాధానం చెప్పడం పెద్ద సమస్యగా మారింది. ఇచ్చే అరకొర పరిహారానికి రైతులు నెలల తరబడి బ్యాంకులు చుట్టూ తిరగడం చాలా బాధాకరం. ఈ బటన్ నొక్కుడు కార్యక్రమాలకు, ప్రచారానికి ప్రజాధనం ఎంతో ఖర్చుపెడుతున్నారు. లబ్ధి పొందుతున్న మహిళలు, వృద్ధులను బలవంతంగా తరలిస్తున్నారు. తాను చేస్తున్న మేలు ఏమిటో చెప్పకుండా ప్రతిపక్షాల వారిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం పరిపాటి అయింది. ప్రసంగం మొదలు పెట్టగానే ప్రజలు పారిపోతున్నారు. ఇటువంటి లేకి చేష్టలతో ప్రభుత్వం అభాసుపాలవడం తప్పితే ఒనగూడే ప్రయోజనం శూన్యం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ట్రిపుల్ ఐటీలో మరణ మృదంగం

నిర్మల్‌జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం అందరినీ షాక్‌కి గురి చేస్తుంది. అసలు ట్రిపుల్ ఐటీలో ఏమి జరుగుతుంది అనే ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిగొప్ప కొలువులు చేయాలని ఉన్న విద్యార్థులు పిట్టల్లారాలిపోతూ ఉన్నారు. తాజాగా లిఖిత హాస్టల్ భవనం నుండి దూకి ప్రాణాలు కోల్పోయిన విషయం అందరినీ కలచివేస్తోంది. ప్రభుత్వం అధికారులు బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థుల సమస్యలుపరిష్కరించాలి. వరుస మరణాలకు కారణాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మంచినీటి ఎద్దడి

రుతుపవనాలు ఆలస్యం కావడం, ఎండలు విపరీతంగా ఉండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి సమస్య ఎదురవుతుంది. చాలావరకు బోర్లు కాసిన్ని జలాలనిచ్చి ఆగిపోతున్నాయి. మంచినీటి నల్లాలు సైతం గ్రామాలు, పట్టణాలలో రెండు,మూడు రోజులకొకసారి వస్తుండడంతోమంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది. అసలే ఎండలు విపరీతంగా ఉండడంతో మంచి నీరు ఎక్కువ అవసరం అవుతుంది. మంచినీటి నల్లాలు ప్రతి రోజు వచ్చే విధంగా చూసి మంచి నీటి ఎద్దడిని నివారించాలి. అవసరమైన చోట నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

### సాగునీటి కొరత

లక్షలాది మందికి తాగునీరు అందించాల్సిన తారకరామ తీర్థ సాగరం పనులు మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. పథకం ప్రారంభించి 15 ఏళ్ల గడుస్తున్నా నిర్మాణ వ్యయం, గడువు ఎప్పటికప్పుడు పెంచుతున్నా పురోగతి లేదు. భూసేకరణలో జాప్యం, పనులకు అడ్డంకులు, కొలిక్కిరాని పునరావాసంతో అసలు ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కాంట్రాక్టర్లు చేసిన పనులకు రూ. 7కోట్ల వరకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు ముందుకు రావడం లేదు. కుడికాలువ నిర్మాణానికి సేకరించిన భూములకు రూ.4 కోట్లవరకు పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు పనులు చేయనివ్వడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విచారణ జరిపించాలి!

కేంద్ర హోంమంత్రి బిజెపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర పర్యటనలో రాష్ట్రప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు గుప్పించారు. అయితే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరోవైపు ప్రతిపక్ష నేత ఆ ఆరోపణలపై చర్యతీసుకోమని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాజ్యాంగ సంస్థ కాగ్ కూడా అనేక అవకతవకలను ఎత్తిచూపడం పత్రికల్లో చూస్తున్నాం. ముఖ్యంగా మద్యం, ఇసుక వ్యాపారాల్లో అనేక కుంభకోణాలు పత్రికల్లో వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న అనేక జి.ఓ.లు న్యాయస్థానం ముందు వీగిపోవడం, ప్రభుత్వాన్ని తప్పుపట్టడం చూస్తున్నాం. ప్రధానమంత్రి ఎంతటి వారైనా అవినీతి కార్యక్రమాలను సహించేది లేదని తరచూ ఉద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి తమ ఆరోపణలపై కేంద్రదర్యాప్తుసంస్థ చేత విచారణ జరిపించాలి. బాధ్యతాయుత పదవుల్లోఉన్నవారు ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు. ఈవిషయంలో కేంద్రహోంమంత్రిమౌనంవహిస్తే వారినైతిక నిబద్ధతప్రశ్నార్థకం అవుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

రాష్ట్రంలో శాంతి భద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయి. హత్యలు, అత్యాచారాలు,కిడ్‌నాప్‌లు,యాసిడ్‌దాడులు పెరిగిపోతున్నాయి. మరోవైపు సిసికెమెరాలు పనిచేయవు. వీధి దీపాలు వెలగవు. పోలీసు సిబ్బంది కొరత. ఎవరైనా న్యాయం కోసం రోడ్డెక్కితే పిచ్చివాళ్లని ముద్రవేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ కరవైంది. పోలీసుశాఖ రాజకీయ ఒత్తిళ్లతో నిర్వీర్యమైపోయింది. ఇలాంటి పాలన గతంలో చూడలేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తొమ్మిదేళ్ల పాలనలో విద్య, వైద్యరంగాల్లో విప్లవం!

*2020మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర.*



ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో విప్లవాలకు ఓ అర్థం ఉంది. మనదేశంలో మాత్రం విప్లవాలకు మరోఅర్థం ఉంటుంది. భారతదేశంలో ప్రజల అభివృద్ధికి కంకణం కట్టుకుని విప్లవాలు సృష్టిస్తారు. అలా ఓ కురియన్ వైట్ రెవల్యూషన్ సృష్టించారు. చాలా మంది వివిధ రంగాల్లో విప్లవాలు సృష్టించి దేశాన్ని సమున్నతం చేశారు. కానీ రాజకీయ రంగంలో ప్రజల బతుకులు మార్చే రెవల్యూషన్‌లను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అరవై ఏళ్ల వరకు ఎవరూ సృష్టించలేకపోయారు. ఒక్క ప్రధాని మోడీ తప్ప. ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చూస్తే వైద్య రంగంలో ఓ విప్లవం వచ్చింది. జిల్లాకో మెడికల్ కాలేజీ, ప్రపంచానికే వ్యాక్సిన్ అందించే శక్తిగా ఎదిగింది. విద్యారంగంలో రివర్స్ మైగ్రేషన్ అంటే ఇతర దేశాల వాళ్లు మన దగ్గరకు వచ్చి చదువుకుంటున్నారు. యేటా పది లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ రంగంలోనే కల్పిస్తోంది. ఇక ప్రైవేట్ రంగంలో ప్రభుత్వ విధానాలతో సృష్టింబడుతున్న ఉద్యోగాల సంఖ్య లెక్క వేయలేం. ఎలా చూసినా విద్య,వైద్య ఉద్యోగ రంగాల్లో మోడీ పాలన ఓ విప్లవం అని చెప్పకతప్పదు. దేశంలో ఏ ప్రధాని ఎదుర్కోనన్ని సవాళ్లను ఆరోగ్యరంగంలో ప్రధాని మోడీ ఎదుర్కొన్నారు. అందులో కొవిడ్ ఒకటి. కొవిడ్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లోని అనేక బలహీనతలను బహిర్గతం చేసింది. దానికి భారత్ కూడా మినహాయింపు కాదు. అత్యధిక జనాభా ఉన్నదేశంలో ప్రజల్ని కాపాడుకోవడం క్లిష్టమైన విషయం. భారతదేశం స్వతంత్రం సాధించి 75 సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దలేకపోయింది. ప్రజలు పిట్టల్లా రాలిపోయే పరిస్థితి రాకముందే మోడీ ప్రభుత్వం మేల్కొంది. పౌరుల సంరక్షణ కోసం ఉద్దేశించిన ముఖ్యమైన మౌలిక సదుపాయాలను నిర్మించగలిగింది. మోడీ ప్రభుత్వ హయాంలో హెల్త్‌కేర్ రంగంలో అనేక మార్పులు చేయడం వల్ల ఇది సాధ్యమైంది. కొత్త వైద్య కళాశాలలను నిర్మించడం, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, హాస్పిటల్ బెడ్‌ల సంఖ్యను విస్తరించడం వంటి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం గణనీయంగా పెట్టుబడి పెట్టింది. ముఖ్యంగా భారతదేశంలో గత తొమ్మిదేళ్లలో 302 కొత్త వైద్యకళాశాలలను స్థాపించారు. కొత్తగా తెలుగు రాష్ట్రాల్లో మరో 17కాలేజీలకు అనుమతి ఇచ్చారు. గత ప్రభుత్వాల విధానాల వల్ల మనకు వైద్యులు, ఇతర వైద్యనిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపం భారతదేశంలో నాణ్యమైన ఆరోగ్య సేవలకు ప్రధాన అవరోధంగా ఉండేది. అందువల్ల గత తొమ్మిదేళ్లలో వైద్య మౌలిక సదుపాయాలు, వైద్యనిపుణులను పెంచడానికి మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేసింది. 2014కి ముందు పదేళ్లలో కేవలం 150 మెడికల్ కాలేజీలు మాత్రమే నిర్మించారు. గత తొమ్మిదేళ్లలో దాదాపు 302కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించారు. అంతేకాకుండా ఎంబిబిఎస్ సీట్లు కూడా రెండింతలు పెరిగి లక్షకుపైగా అందుబాటులోకి వచ్చాయి. అలాగే మెడిసిన్‌లో పిజి సీట్ల సంఖ్య కూడా 110శాతం పెరిగింది. వైద్యవిద్యవిస్తరణ కోసం జాతీయ వైద్య కమిషన్‌ను ఏర్పాటు చేశారు. వెనుకబడిన కుటుంబాలకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించి, వారి పిల్లలు డాక్టర్లు అయ్యేలా చేశారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలు కూడా డాక్టర్లు కావాలనే ఉద్దేశ్యంతో తొలిసారిగా భారతీయ భాషల్లో వైద్యవిద్యకు అవకాశం కల్పించడం ఓ చరిత్రగా చెప్పుకోవచ్చు. ఈ యేడాది బడ్జెట్‌లో 150కిపైగా నర్సింగ్ కాలేజీలను ప్రారంభించేందుకు నిధులుకేటాయించారు. ఐఎఎస్, ఐపిఎస్ సర్వీసుల్లా ఇండియన్ హెల్త్ సర్వీస్ ఆలోచన చేస్తున్న ప్రధాని దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి తీసుకొచ్చిన అద్భుతమైన పథకం ఆయుష్మాన్ భారత్. ఇది సమాజంలోని ఆర్థికంగా బలహీనవర్గాల నుండి 500 మిలియన్లకుపైగా ప్రజలకుఆరోగ్య కవరేజీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం సెకండరీ,తృతీయ కేర్‌హాస్పిటలైజేషన్ కోసం సంవత్సరానికి రూ.5 లక్షల వరకు నగదురహిత ఆరోగ్యబీమా కవరేజీని అందిస్తుంది. ఒక సంవత్సరం వరకు ఆస్పత్రిలో ఉన్న తర్వాత ప్రిస్క్రిప్షన్‌లను అందిస్తుంది. ఫలితంగా విపత్తు కలిగించే ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కవరేజీని అందించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించింది. ప్రభుత్వం ఆగస్టు 2020లో నేషనల్ డిజిటల్ హెల్త్‌మిషన్‌ని ప్రారంభించింది. ఇది పౌరులందరికీ ఆరోగ్య రికార్డులు, ఇతర ఆరోగ్య సంరక్షణ సేవలతోసహా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని అందించే డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారత ప్రభుత్వం ఇండియన్ హెల్త్ సర్వీస్ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారు. భారతదేశంలో జిల్లా ప్రజారోగ్య వ్యవస్థను సమన్వయం చేయడానికి ఐఎఎస్ అధికారులతో సమానంగా ర్యాంక్ పొందిన జిల్లాకు ఒకరు చొప్పున 742 మంది 'ఐహెచ్‌ఎస్) అధికారులు అవసరం. ఆరోగ్యసంరక్షణ కేంద్రాలను నిర్వహించడానికి పౌరసేవ శాఖను సృష్టించడం ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున వైద్య, నర్సింగ్ కళాశాలలను పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని ప్రధానమంత్రి సంకల్పం. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 9000 కంటే ఎక్కువ జన్‌ఔషధి కేంద్రాలను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రతిజిల్లాలో ఉచిత డయాలసిస్ పథకాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకుపైగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించింది. స్వచ్ఛభారత్ అభియాన్‌కింద నిర్మించిన మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్, జల్‌జీవన్ మిషన్ కింద ప్రతిఇంటికి అందుబాటులో ఉన్న నీటితో కోట్లాది మంది మహిళలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి రక్షణ పొందారు. మిషన్ ఇంద్రధనుష్ ఉచిత వ్యాక్సినేషన్ ద్వారా కోట్లాదిమంది మహిళలను తీవ్రమైన వ్యాధుల నుండి రక్షించింది. ఆయుష్మాన్ భారత్ యోజన మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆస్పత్రిచికిత్సకు హామీఇచ్చింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన గర్భధారణ సమయంలో మహిళలకుఆర్థిక సహాయం అందచేస్తుంది. రాష్ట్రీయ పోషన్ అభియాన్ మహిళలకు పౌష్టికాహారాన్ని అందించడంలో సహాయపడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో వైద్యశాఖకు రూ.89,155 కోట్ల నిధులను కేటాయించింది. అలాగే విదేశీ చదువు అంటే మనదేశంలో క్రేజ్. ఏదో ఓ దేశం వెళ్లి చదువుకోవాలని అనుకుంటారు. కానీ ఇప్పుడు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రతిష్టాత్మక ఐఐటీల్లో చదువుకోవాలని కోరుకుంటున్నారు. విదేశాలకు వెళ్లే అవకాశం వచ్చినా పట్టించుకోవడం లేదు. విదేశాల నుంచి మనదేశంలో చదువుకోవడానికి వచ్చేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. మోడీ2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త ఐఐటిలు, ఐఐఎంలు, ఐఐఐటిలు, ఎన్‌ఐడిలను కేంద్రం ప్రారంభించింది. ప్రతిసంవత్సరం ఐఐటి లేదా ఐఐఎమ్ స్థాపించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 ఐఐఎమ్‌లు, 23 ఐఐటిలు ఉన్నాయి. 2014లో భారతదేశంలో 723 విశ్వవిద్యాలయాలున్నాయి. 2023 నాటికి 1,978కి పెరిగాయి. కళాశాలల సంఖ్య 36,634 నుండి 42,343కి పెరిగింది. 2021లో రికార్డుస్థాయిలో 71 భారతీయ విశ్వవిద్యాలయాలు ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో చోటు దక్కించుకున్నాయి. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ప్రకారం మూడు భారతీయ విశ్వవిద్యాలయాలు (ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీ, ఐఐఎస్‌సి బెంగళూరు) టాప్ 200లో ఉన్నాయి. ప్రపంచంతో పోటీపడేలా దేశ ప్రజలకు విద్యాసౌకర్యాలు అందించడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంది. స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మద్దతుగా 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాల్లో 2,774 ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌లు స్థాపించారు. ఇంగ్లీష్ అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థుల స్కొలస్టిక్ పనితీరుకు ఆటంకం కలగకుండా చూసేందుకు ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలు ద్విభాషా, త్రిభాషా పాఠ్యపుస్తకాలను కింది నుంచే విడుదల చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో పది లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చివరిదశలో ఉంది. ఇందుకోసం విస్తృతంగా రోజ్‌గార్ మేళాలు నిర్వహించారు. ప్రభుత్వ అధికార పత్రాల ప్రకారం ప్రభుత్వంలో 34,65,000 ఉద్యోగాలున్నాయి. 2020 మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర. ●




(రచయిత: ప్రధాన కార్యదర్శి)

# విద్య ద్వారా శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి

జి. వెంకటేశ్వరరావు

నేషనల్ కౌన్సిల్‌ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను సిలబస్‌లోని ముఖ్యమైన చారిత్రక,సైన్స్ అంశాలను తొలగించి ముద్రించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఎన్సీఈఆర్టీ పాఠశాల విద్యార్థుల కొరకు సిలబస్‌ను రూపొందించి పాఠ్యపుస్తకాలను ముద్రిస్తుంది. దేశంలో 24వేల పాఠశాలలు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను బోధిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థులు ఎన్సీఈఆర్టీ పుస్తకాలు చదువుతున్నారు. భారతదేశంలోనే 14 రాష్ట్రాలలో 19స్కూల్ బోర్డు కూడా ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను బోధిస్తున్నాయి. అంతేకాకుండా ప్రపంచంలోనే 26 దేశాలలో240 పాఠశాలలు ఎన్సీఈఆర్టీ సిలబస్ బోధిస్తున్నాయి. కొవిడ్ సందర్భంగా విద్యార్థులపై భారం తగ్గించాలని నెపంతో తాత్కాలికంగా తొలగించిన కొన్ని అంశాలను సిలబస్ రేషనలైజేషన్ పేరుతో శాశ్వతంగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కొత్త విషయాలను, వర్తమాన అంశాలను,నూతన ఆవిష్కరణలను సిలబస్‌లో చేర్చడం కొరకు మార్పులు చేర్పులు చేయడం సహజమైన విషయం కానీ తొలగించిన అంశాలను గమనించిన వారు ఎవరైనా ఇది ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ రాజకీయ సిద్ధాంతానికి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించడమే ఈ వివాదానికి కారణం. సిలబస్ రేషనలైజేషన్ పేరుతో 9వ తరగతి, 10తరగతి సైన్స్‌టెక్స్‌బుక్స్ నుండి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని,రసాయన శాస్త్రంలో అతి ముఖ్యమైన అంశంగా భావిస్తున్న పిరియాడికల్ టేబుల్ కూడా తొలగించారు. 12వ తరగతి పాఠ్యపుస్తకం నుండి ముఖ్యమైన చారిత్రక అంశాలు మొగలుల పరిపాలన, మహాత్మాగాంధీ హత్య, 2002 గుజరాత్ అల్లర్లు, 11వ తరగతిలో లైఫ్ ఆన్‌ఎర్త్, 12వ తరగతి పాలిటిక్స్‌లో పాపులర్ మూమెంట్స్, థీమ్స్ ఇన్ ఇండియా హిస్టోరీ ఆఫ్ ఇండియన్ డెమోక్రసీ వంటి అంశాలతోపాటు అనేక అంశాలను తొలగించడం జరిగింది. తొలగించిన అంశాలను పరిశీలిస్తే శాస్త్రీయ ఆలోచనలను పెంపొందింపచేసే సైన్స్,చారిత్రక అంశాలను మార్చడం ద్వారా భావితరాలు ఆలోచన విధానాన్ని తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా ఈ సిలబస్ తొలగింపులు సాగాయి అనే అనుమానాలు వస్తున్నాయి. ఈ భూమి మీద జీవిపుట్టుక గురించి, మానవుని పరిణామ క్రమం గురించి శాస్త్రీయంగా వివరించే ఏకైక సిద్ధాంతం, ఈ ప్రపంచంలో అత్యధిక శాస్త్రవేత్తలు ఆమోదించే సిద్ధాంతండార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అతి ముఖ్యమైన సిద్ధాంతం. విద్యార్థులు ఈ జీవపరిణామ సిద్ధాంతం గురించి డార్విన్ గురించి తెలుసుకోకుండా పాఠశాలవిద్యను పూర్తి చేయడం అంటే జీవి పుట్టుక గురించి పురాణాలు మత గ్రంథాలలో తెలియచేసే అశాస్త్రీయమైన అంశాలతో వారి మెదళ్లను నింపడం కొరకే. ఇది భవిష్యత్తు తరాలు శాస్త్రీయ ఆలోచనలవైపు వెళ్లకుండా చూసే పెద్ద కుట్రలో భాగంగానే జరుగుతుందా? 2018లో పార్లమెంటులో అప్పటి మానవ వనరుల శాఖమంత్రి సత్యపాల్‌సింగ్ 'డార్విన్' జీవ పరిణామ సిద్ధాంతం పూర్తిగా తప్పు. మనిషి భూమి మీద పుట్టినప్పటి నుండి మనిషిగానే ఉన్నాడు. కోతి నుండి మనిషిగా మారడం అనేది ఎవరూచూడలేదు. అందువలన దీన్ని కరిక్యులం నుండి తొలగించాలి' అని పార్లమెంటు సాక్షిగా మాట్లాడారు. ఈ మాటలు నాడు దేశంలోనే అనేక మంది శాస్త్రవేత్తలు, పౌర సమాజం, పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా నేడు అధికారంలో ఉన్న కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కూడా స్వయంగా అనేక సందర్భాల్లో అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేయడంలో తక్కువేమీ కాదు. బిజెపి ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ ఆవు మూత్రం బ్రెస్ట్ కేన్సర్‌ను నయం చేస్తుంది అని ప్రకటించారు. అంతేకాకుండా 2017లో ఆవు మూత్రం, పేడ, పాలు పైన పరిశోధనలు చేయడానికి కావాల్సిన ప్రాజెక్టులను ఆహ్వానించుట కొరకు 19 మంది సభ్యులతో కూడిన ప్యానల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని కొరకు 98కోట్ల రూపాయలను నిధులను కూడా కేటాయించడం వంటి అంశాలపై శాస్త్రీయ సమాజం తీవ్రంగా స్పందించడం జరిగింది. నేడు మానవుడు తన జ్ఞానంతో, శ్రమతో కనిపెట్టిన అనేక నూతన ఆవిష్కరణలను పురాణాల కాలంలో ఉన్నాయని సూడో సైన్సును ప్రచారం చేస్తున్న నేటి పాలకులు వాటిని చిన్నారుల మెదళ్లలో ఎక్కించేందుకు అనువుగా పాఠ్యపుస్తకాలలోని శాస్త్రీయ అంశాలను కూడా తొలగించే కుట్ర చేస్తుంది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొగలులు చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొగలులు కాలం వాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి. వాటిని ఎవరూ మార్చలేరు కదా? సమాజంలో అశాస్త్రీయ అంశాలను పెంపొందించడం, చరిత్ర వక్రీకరణలద్వారా సమాజంలో విభజనను తీసుకురావడం అనేది ఆ సమాజం అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. ●

# యువత ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడేదెప్పుడు!

మోటె చిరంజీవి

నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. దీనికి కారణాలేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి, ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవరైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒకసారి దీనిని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉంది. ఉక్కునరాలు, ఇనుప కండరాలు కలిగిన యువతే దేశానికి ప్రధానం అంటారు. ఈ కాలం యువతలో ధైర్యంసడలి, సమస్యలను ఎదుర్కోలేక, తల్లిదండ్రులకు కొన్ని విషయాలను చెప్పుకోలేక, తమలో తాము మదనపడుతూ కృంగి,కృశించి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలవల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వీటిలో లవ్‌ఎఫైర్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొందరిలో ప్రేయసి మోసం చేసిందని, ప్రియుడు మోసం చేశాడని, మార్కులు తక్కువగా వస్తున్నాయని అయితే మరి కొందరిలో తల్లిదండ్రులు మందలించారని, ఉపాధ్యాయులు మందలించారనే ఉద్దేశ్యంతో ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్లలోపు వారు 33శాతం, 15-25 ఏళ్ల వయసు గలవారు 23శాతం, 35-45 ఏళ్ల వయసుగలవారు 21 శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. అలాగే ఆత్మహత్యలకు పాల్పడే వారిలో 10-15 శాతం మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్లిళ్లు చేసుకొని చాలీచాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకొనే ఆలోచన లేక, ఆధారం లేక, ఎవరి ఆసరా దొరకక అప్పుల ఊబిలో చిక్కుకొని చనిపోతున్నారు. మన దేశానికి వెన్నెముక 'రైతు' అంటారు. అలాంటి రైతు నడ్డివిరిగే పరిస్థితి వచ్చింది. పంట దిగుబడి రావాలంటే పైరుకు ఎరువులు, మందులను అప్పు తెచ్చి కొడితే చివరకు మార్కెట్లోకి పంటను తీసుకెళ్తే గిట్టుబాటు ధరరాక, చేసేది ఏమీ లేక దిగులు చెంది ఉరితాళ్లకు ఊగుతున్నారు. ఇక వృద్ధుల విషయానికొస్తే అంటే 40పై చిలుకు వయసున్న వారిలో అత్త



కోడలు పోరు,అవ్వబిడ్డల పోరు, అయ్యకొడుకుల తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు ఇలా ఉన్నాయి. భూమి కొరకు తగాదాలు, ఆస్తి కొరకు అల్లర్లు, నీడలేని నిరుద్యోగ యువకులు, అనాథల ఆర్తనాదాలు, ఆకలి కేకలు ఇవన్నీ కూడా క్షణికావేశంలో మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలకు గురవుతున్నారు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు నిద్రపోరు, తెల్లవారుజామున 3-4 గంటలకే లేచి కూర్చుంటారు. ఆహారం సక్రమంగాతీసుకోరు. క్రమేణ బరువు తగ్గుతుంటారు. ఏ పనిలోనూ ఉత్సాహం చూపరు. పనులు వాయిదా వేస్తుంటారు. ఒంటరిగా గడిపేందుకు ఇష్టపడతారు. నేను చేయలేను, ఇది నా వల్లకాదు, నాతోనే ఇంట్లో ఉన్నవారికి కష్టాలు, ఈ జీవితం దండగ, చనిపోతే బాగుండు అనే ఆలోచనతో తమ అమూల్యమైన జీవితాన్ని అబాసుపాలు చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే తాగుడుకు బానిసై, చెడు వ్యసనాలకు బానిసై,భార్య, పిల్లలను పోషించక, మీ మానాన మీరు బతకండి అన్నప్పుడు ఆ తల్లి, పిల్లలు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మందిలో సూటిపోటి మాటలు వినడం ఇష్టంలేక,ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది మానసిక వైకల్యం, కుంగుబాటు, ఆందోళన, దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు. ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు, స్నేహితులు కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వారి మాటలను ఇతరులు తేలిగ్గా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకు వస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యంచెప్పి అండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య ఉండనే ఉండదు. దేనికైనా ఓపికుండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైనున్న ప్రతి ప్రాణికి కూడా దేని సమస్య దానికుంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. ఎదుర్కోవాలంటే గుండెను సైతం బండరాయి చేసుకోవాలి. కొన్నింటిని వదిలేయాలి. కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారంఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంత పెద్ద సమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహామహులకే తప్పలేదు. అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటి వారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి. మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసు పెట్టు. జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకు సాగుతుంది. ●



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139 పేజీలు : 10+4 వెల : 6.50


తమిళ నటుడు విజయ్ కొత్త రాజకీయ పార్టీ! 5లో

ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి





## ఎండ మంటల్లో జనం విలవిల

**తెలంగాణ, ఎపి సహా 10 రాష్ట్రాల్లో తీవ్రమైన వడగాడ్పులు**

గత మూడు రోజుల్లో 98 మంది మృతి

మరో మూడు రోజులు వేడిగాలులు

అధికం, తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్


ఎపిలో 45 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ / హైదరాబాద్,జూన్18:** దేశంలో మాడుపగిలేలా ఎండలు దంచి కొడుతున్నాయి. జూన్ మాసం సగం గడిచిపోయినా ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఎండలకు తోడువేడిగాలులు వీస్తున్నాయి. ఇలా దేశ వ్యాప్తంగా పలు జిల్లాల్లో కొన్ని రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే పది రోజుల్లో పది రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఉత్తరాదిన వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలకు అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గతమూడురోజుల్లోనే వడదెబ్బ కారణంగా అక్కడ 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క బలియా జిల్లాలోనే గడిచిన 24 గంటల వ్యవధిలో 34 మంది చనిపోవడం కలవరపెడుతోంది. మరోవైపు బిహార్‌లోనూ 44 మంది వడదెబ్బ కారణంగా చనిపోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. యూపీలోని అనేక ప్రాంతాల్లో కొన్నిరోజులుగా 40డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ముఖ్యంగా బలియా ≫7

# జెఇఇలో తెలుగు సత్తా

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023 పలితాల్లో తెలుగు విద్యార్థులు ఈ సారి కూడా తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన విద్యార్థి ఆలిండియా మొదటి ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులతో జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 టాపర్‌గా నిలిచాడు. టాప్-10లో ఆరుగురు రెండుతెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 1, 2, 5, 7, 9, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి సొంతం చేసుకోగా.. 2వ ర్యాంక్‌ను రమేష్ సూర్య తేజ, 5వ ర్యాంక్‌ను అడ్డగడ వెంకట శివరామ్, 7వ ర్యాంక్‌ను బిక్కిన అభినవ్ చౌదరి, 9వ ర్యాంక్‌ను నాగిరెడ్డి బాలాజీ రెడ్డి, 10వ ర్యాంక్‌ను యక్కంటి ఫణి వెంకట మనీందర్‌రెడ్డి ఉన్నారు. బాలికల కేటగిరీలో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన నాయకంటి నాగ భవ్యశ్రీ టాపర్‌గా నిలిచింది. 360 మార్కులకు గానూ 298 మార్కులతో బాలికల్లో టాపర్‌గా నిలవగా.. ఆలిండియాలో 56వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ -2023 ఫలితాలను ఐఐటీ గువహటి ఆదివారం ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23 ఐఐటీల్లో, 32 ఎన్ఐటీలు, 26 త్రిపుల్ ఐటీలు, మరో 38 కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో సీట్లను జోసా కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న జోసా కౌన్సెలింగ్ 38 రోజుల పాటు కొనసాగనుంది. సుమారు 40వేల వరకు సీట్లను భర్తీ ≫7



వావిలాల చిద్విలాస్ రెడ్డి (ఫస్ట్ ర్యాంక్), రమేష్ సూర్య తేజ (2వ ర్యాంక్), బిక్కిన అభినవ్ చౌదరి (7వ ర్యాంక్)

**అడ్వాన్స్‌డ్ (2023)లో ఆలిండియా టాపర్‌గా తెలంగాణ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి**

బాలికల్లో నాగభవ్యశ్రీ టాపర్

**టాప్-10లో ఆరుగురు తెలుగు విద్యార్థులు**

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ప్రకటించిన ఐఐటి గువాహతి

**నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం**

**23 ఐఐటిల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్**


# నిధుల వేటలో సర్కార్

ఈ నెలలో రూ.25 వేల కోట్లు సేకరణ

వివిధ శాఖల అధికారులకు లక్ష్యాలు

కొత్త, పాత పథకాలకు భారీగా నిధులు

వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ దృష్టి



**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో రాష్ట్రంలో అమలు చేయబోతున్న కొత్త, ఇప్పటికే అమలు చేస్తున్న పాత పథకాల నిమిత్తం అవసరమైన నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ దృష్టి కేంద్రీకరించింది. దీనికి సంబంధించి వివిధ శాఖలపై వత్తిడి తెస్తోంది. ప్రధానంగా రిసోర్స్ మొబిలైజేషన్ కింద ఏర్పాటు అయిన మంత్రివర్గ ఉప సంఘం పలు శాఖలకు లక్ష్యాలను నిర్ధారిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాంగా వాటి ఈ నెల లక్ష్యం 25 వేల కోట్ల రూపాయల మేర రెవెన్యూను అదనంగా సమకూర్చాలని ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నులు, భూముల రిజిస్ట్రేషన్లు తదితర కీలకమైన శాఖలకు టార్గెట్లు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే నిధుల సమస్యను ఎదుర్కొంటున్న ప్రభుత్వం వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును పెండింగ్‌లో ఉంచింది. అయితే ఎన్నికల తరుణంలో వీటిని అమలు చేయడం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మరోపక్క ప్రతీ నెలా ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేందుకు నెలాఖరు వస్తుందంటేనే ఆర్థిక శాఖ ఠారెత్తుతోంది. నిధులు ఎలా సమకూర్చాలా అని మల్లగుల్లాలు పడుతోంది. రాష్ట్ర ఖజానాకు నెల నెలా దాదాపు 11 వేల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరుతుండగా, మరోపక్క ప్రతీ నెలా దాదాపు 3వేలకోట్ల రూపాయల వరకూ అప్పులు చేస్తోంది. ఈ విధంగా సేకరించిన నిధుల్లో ఎక్కువ భాగం ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్లు, తెచ్చిన అప్పులకు సంబంధించిన కిస్తీలు, వాటికి వడ్డీలు తదితర వాటికే ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఇందులో భాగంగా ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు సుమారు 4 వేల కోట్ల రూపాయలు, తెచ్చిన అప్పులకు గాను వాటి కిస్తీలకు మరో 4,200 రూపాయలు, వాటి కయ్యే వడ్డీల కింద 1,900 రూపాయల చొప్పున చెల్లిస్తోంది. ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే వార్షిక బడ్జెట్‌లో వివిధ పథకాలకు జరిపిన కేటాయింపులను ఖర్చు చేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి కీలకమైన కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, దళిత బంధు, రైతు బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్త పెన్షన్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు అవసరమైన నిధులను ప్రత్యమ్నాయ మార్గాల ద్వారా సమకూర్చునేందుకు కసరత్తు చేయాలని భావిస్తోంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది.దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని ≫7



## దేశచరిత్రలో 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

**మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూన్ 18:** దేశచరిత్రలో అత్యవసర పరిస్థితికాలం చీకటి యుగమని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మద్దతిచ్చేవారిపై అకృత్యాలుజరిగాయని ఆయన గుర్తుచేసారు. ప్రతినెలా మూడో ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ ఈసారి రెండో ఆదివారం నిర్వహించారు. అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన కారణంగా ఈ సారి ఒక వారం ముందుగానే మోడీ మన్‌కీబాత్‌లో పాల్గొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని, ఇక్కడ రాజ్యాంగమే అత్యున్నతమైనదని, ప్రజాస్వామ్య విలువలు కలిగి ఉన్న ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించిన జూన్25వ తేదీని మనంఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ పెంపొందించుకున్న సామర్థ్యాన్ని ప్రధానిమోడీ ప్రశంసించారు. ఇటీవలే బిపోర్‌జాయ్ ≫7

వివేకా హత్య కేసు:

## విచారణకు హాజరైన అవినాష్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి వరుసగా రెండవ రోజూ సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పొందిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు ప్రతీ శనివారం ఆయన కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి వుంది. ఇప్పటి వరకు వరుసగా 2వారాలు హాజరైన అవినాష్ 3వ శనివారమైన 17వ తేదీన ఉదయం పది గంటలకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్య సమయంలో జరిగిన కొన్ని అను మానస్పద ఘటనలపై సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారు. దీని తరువాత ఆదివారం ఉదయం మరోసారి విచారణకు రావాలని ఆదేశించడంతో పాటు కొన్ని డాక్యుమెంట్లను తేవాలని కోరారు. సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు అవినాష్ ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు సిబిఐకార్యాలయానికి వచ్చి అధికారులుకోరిన డాక్యుమెంట్లను అందజేశారు. ఆదివారం ఆయన 20 నిమిషాల పాటు సిబిఐ కార్యాలయంలో వుండి వెళ్లిపోయారు.

## ఎమ్మెల్యేలు జనార్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డిలకు ఐటి నోటీసులు

రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్ఎలు మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డిలకు ఐటి శాఖ తాఖీదులు జారీ చేసింది. వీరి ఇళ్లు, కార్యాలయాల లో గడచిన మూడు రోజులుగా ఐటి సోదాలు జరగడం తెలిసిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలను ఆ విభాగం అధికారులు జప్తు చేయడం విదిత మే. దీనిపై మరింతగా విచారించేందుకు ఇద్దరు ఎంఎల్ఎలు ఈ నెల 20వ తేదీన ఐటి శాఖ కార్యాలయంలో విచారణకు రావాలని ఆ విభాగం అధికారులు ఆదివారం నాడు నోటీ సులు ఇచ్చారు. వీరిద్దరితో పాటు ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి కూడా ఐటి శాఖ తాఖీదులు జారీ చేసిందని తెలిసింది.

## పాతబస్తీలో కాల్పులు

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 18 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో అర్ధరాత్రి గాలిలోకీ కాల్పులు జరిపిన ఓ న్యాయవాదితో పాటు అతని కుటుంబ సభ్యులను మీర్‌చౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు.కొనుగోలు చేసిన ఇంట్లోకి కొనుగోలుదారులను వెళ్ల నీయకుండ అడ్డు తగులుతూ వారిని బెదిరించి గాలిలోకీ కాల్పులకు దిగి ఓ న్యాయవాది స్థానికులను భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మీర్‌చౌక్ ≫7

# చౌదరి వెనుక ఇంకెందరు?

**విచారణలో టాలీవుడ్ డ్రగ్స్ లింకులు కదిలేనా?**

2017 తరహాలో అందరికి క్లీన్-చిట్ ఇచ్చేస్తారా?

**పోలీసు కస్టడీపై నేడు వెలువడనున్న తీర్పు**




**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ (ఎస్‌కెపి చౌదరి) చౌదరి కొకైన్‌తో పట్టుబడడం తెలుగు సినీ రంగంలో మాదకద్రవ్యాల అం శం మరోసారి తెరపైకి వచ్చింది. బహుభాష నటుడు రజనీకాంత్‌తో చౌదరి కబాలి అనే సినిమా, మహేష్ బాబు, వెంకటేష్‌లతో సీతమ్మవాకిట్లో సిరమల్లే పువ్వు సహా తెలుగు, తమిళంలో పలు సినిమాలు నిర్మించిన చౌదరి ఐదు రోజుల క్రితం శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడడం తెలిసిందే. ఈ కేసులో అంతర్జాతీయ వాంటెడ్ డ్రగ్స్ స్మగ్లర్ నైజీరియన్ పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ కూడా నిందితుడుగా వుండడం విదితమే. గాబ్రియల్ సహాయంతో గోవాలో పబ్ ను ప్రారంభించి అక్కడ తెలుగుతో పాటు తమిళ సినీ రంగాలకు చెందిన ప్రముఖులకు చౌదరి వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలను అందించే వాడని పోలీ సులు తేల్చారు. చౌదరి వాట్సాప్ కాల్ డేటాలో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది వుండడం, వీరిలో చాలా మంది మాదకద్రవ్యాలు వాడినట్లు వుండడంతో దీనిపై పో లీసులు ఇప్పుడు దృష్టి సారించారు. మామూలుగా అయితే చౌదరి అరెస్టు చిన్న విషయం. అయితే ఇతను పట్టుబడేందుకు ముందు పోలీసులు పెద్ద కసరత్తులు చేచడం గమనార్హం. అంతకు ముందు పట్టుబడిన రాకేష్ అనే డ్రగ్స్ స్మగ్లర్‌ను, అతని కాల్ డేటాను పరిశీలిస్తే చౌదరి బండారం రట్టయ్యింది. దీంతో చౌదరిపై నిఘా వుంచిన సై బరాబాద్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఈ నెల 14వ తేదీన కారులో కొకైన్ సహా వుండగా పట్టుకున్నారు. అనంతరం అతని వద్ద నాలుగు సెల్‌ఫోన్లు రెండు లక్షల రూపాయలకు పైగా నగదు జప్తు చేశారు. దీని తరువాత చౌదరి వద్ద లభించిన నాలుగు సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని వెలికితీయగా ఇందులో తెలుగు సినీ రంగానికి చె ందిన అనేక మంది పేర్లు వుండడం సంచలనం రేపింది. ఈ కేసులో చౌదరిని మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీలోకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు స్థానిక కోర్టులో ఈ నెల 16వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను చౌదరి తరపు న్యాయవాది వ్యతిరేకించారు. ఇరువర్గాల వాదనలు విన్నకోర్టు చౌదరిని పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై సోమవారం తీర్పును వెలువరించనుంది. చౌదరికి కస్టడీకి ఇచ్చే అవకాశాలున్నాయని పో లీసులు ధీమాగా వున్నారు. ఒకవేళ అతన్ని కోర్టు కస్టడీకి ఇస్తే మాదకద్రవ్యాల కేసులో మరింత సమాచారం వెలుగుచూసే వీలుండడంతో పాటు ఇంకొందరు అరెస్టయ్యే అవకాశం కూడా వుంది. దీంతో చౌదరి డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఎంత మందికి లింకు వుందనేది తేలిపోనుంది. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం చౌదరి సె ల్‌ఫోన్‌లో డ్రగ్స్‌కు సంబంధించి 20 మంది వరకు వాట్సాప్ చాటింగ్ చేసినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లుగా తెలిసింది. వీరికి సిఆర్‌పిసి 51 కింద నోటీసులు జారీ చేసి, ఆనక విచారణకు పిలిచి వారి నుంచి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇదే సమయంలో చౌదరిని కస్టడీలోకి ≫7

మల్కపేట జలాశయం

## రెండో పంపు ట్రయల్ రన్ సక్సెస్

**మంత్రి కెటిఆర్, కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం**

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కపేట రిజర్వాయర్ రెండో ట్రయల్ రన్ విజయవంతమైంది. ఆదివారం వేకువ జామున ఉదయం 12.40 గంటల నుంచి 01.40 గంటల వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. గంట పాటు ట్రయల్ రన్ నిరంతరాయంగా సాగింది. ట్రయల్ రన్ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. మల్కపేట రిజర్వాయర్ రెండో ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల ≫7



# కెసిఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా?

తెలంగాణ అప్పులు, హామీలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?: కరీంనగర్‌లో బండి సంజయ్




**కరీంనగర్ ప్రభాతవార్త:** మహాజనసంపర్క్ అభియాన్‌లో భాగంగా బండి సంజయ్ కుమార్ ఈ రోజు కరీంనగర్‌కు వచ్చారు. పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుతో కలిసి ఉదయం ఆర్టీసీ కాలనీలో డాక్టర్ లక్ష్మణ్ ఇంటికి వెళ్ళి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై రూపొందించన పుస్తకాని ్న బహుకరించారు. అక్కడి నుండి కరీంనగర్ రూరల్ మండలంలోని బద్దిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో బీజేపీ కార్యకర్తలతో బండి సంజయ్ టిఫిన్ బైఠక్ సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు రూ. 5 లక్షల కోట్ల నిధులిచ్చామని మేం లెక్కలతో సహ వివరించాం. దీనిపై చర్చకు సిద్ధమా? నేను సవాల్ చేస్తున్నా.. చర్చకు బీజేపీ వచ్చేందుకు సిద్ధం. మీకు దమ్ముంటే తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారు. ఎంత అప్పు చేశారు. అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమా? ఇదంతా కేసీఆర్ కుట్ర ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను లేపాలని చూస్తున్నాడు. మోదీ దోస్తే అని చెబుతున్నారు. మోదీ అంటేనే గజగజ వణుకుతున్నాడు. ఆయన హైదరాబాద్ వస్తేనే రాకుండా పారిపోయిన వ్యక్తికి దోస్త్ ఎట్లా అవుతాడని ఆయన ప్రశ్నించారు? ఈ సమావేశంలో సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్ పాల్గొన్నారు.

# టిజెఎస్‌ను విలీనం చేయం

**రాజకీయాలను కెసిఆర్ కార్పొరేటీకరణ చేశారు**

**నిరంతరం పోరాటాలు కొనసాగుతాయి..**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం**



**హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి పార్టీని ఏ పార్టీలో విలీనం చేయమని ప్రజాస్వామ్యం తెలంగాణ కోసం నిలబడి కనబడుతామని ఆ పార్టీ అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు.రాజకీయాలను సిఎం కెసిఆర్ పూర్తిగా కార్పోరేటీకరణ చేశారంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో జరిగిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీలో మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కోదండరాం అధ్యక్షతన ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో ≫7

# బిజెపి పాలనలోనే దేశంలో అభివృద్ధి



ఆదివారం జహీరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల

● కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**జహీరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ హయాంలోనే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధితో దూసుకుపోతోందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రూపాల మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. దేశంలోని పలు జిల్లాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉండ అభివృద్ధికి నోచుకోకపోతున్నారని, అలాంటి జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు విడుదల చేసి అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేస్తోందన్నారు. వి బ్రాండ్ సరిహద్దు జిల్లాల గ్రామాలను ప్రభుత్వం ప్రత్యేక దత్తత తీసుకుని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చేసేందుకు మంత్రులను నియమించినట్లు పేర్కొన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో దేశంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి పరుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. 14 ఫైనాన్స్ కమిషన్ ద్వార దేశంలోని రెండున్నర లక్షల గ్రామాలకు నేరుగా గ్రామ పంచాయితీ ఖాతాల్లో నిధులను జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 30వేల గ్రామ పంచాయితీ భవనాలను నిర్మించినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వార దేశంలోని 12కోట్ల మరుగుదొడ్లను నిర్మించినట్లు తెలిపారు. కేంద్ర జలమిషన్ ద్వార దేశంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు నీరు అందిస్తున్నామన్నారు. పిఎం కిసాన్ యోజన ద్వార రెండున్నర లక్షల కోట్లతో 11 కోట్ల మంది రైతులకు ఆర్థిక సహాయం అందించామన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులను అందిస్తున్నట్లు వివరించారు. జన్ ధన్ పథకం ద్వార 49 కోట్ల మందికి జీరో అకౌంట్లను తెరిపించామని, ఈ ఖాతాల్లో ప్రజలు రెండు లక్షల కోట్ల మేరకు ఫిక్స్ డిపాజిట్ చేశారన్నారు. జి 20 దేశాల సమావేశం భారత దేశంలో నిర్వహిస్తున్నామని, సమావేశాలు మనదేశంలో జరగడం ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని ప్రధాని నరేంద్ర మోదీ విస్తరింపజేశారని కొనియాడారు. మేకిన్ ఇండియా కార్యక్రమం ద్వార స్మార్ట్ ఫోన్ అన్ని రకాల పరిశ్రమలు భారత దేశంలోనే స్థాపించి ఇతర దేశాలకు వస్తువులను ఎగుమతి చేస్తున్నామని వివరించారు. గతంలో విదేశీ సహాయంతో ఉపగ్రహాలను కక్షలోకి ప్రవేశపెట్టే వారని, ప్రస్తుతం మన దేశమే ఇతర దేశాలకు ఉపగ్రహాలను మన దేశం నుంచి కక్షలోకి పంపుతున్నామని, ఈ ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన వివిధ రంగాలకు చెందిన మేధావులతో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల సమావేశం అయ్యారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ బద్దం మైపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి, అరుణతార , బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి జె సంగప్ప, రచనరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రాజనర్సింహ, జిల్లా అధికార ప్రతినిధి చింతల్ ఘట్ సుధీర్‌కుమార్, జిల్లా కార్యదర్శి నౌబాద్ జగన్, నాయకులు రమేష్‌రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో సమాన మార్కులొస్తే ఫిజిక్స్‌కే తొలిప్రాధాన్యం

### ర్యాంకుల నిర్ధారణ నిబంధనల్లో మార్పులు

### వచ్చే యేడాది నుంచి అమలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నీట్‌లో సమాన మార్కులు వచ్చిన విద్యార్థులకు ర్యాంకు లను ఫైనల్ చేసే ప్రక్రియలో జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసీ) మార్పులు చేయనుంది. సబ్జెక్టుల వారీగా ఇప్పటి రకు ఇస్తున్న ప్రాధాన్యాల క్రమాన్ని సవరించాలని ఎన్ఎంసీ నిర్ణయించింది. నీట్‌లో సమాన మార్కులు సాధించిన విద్యార్థుల్లో ఇకపై భౌతికశాస్త్రంలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో వారికే ర్యాంకుల కేటాయింపులో ప్రాధాన్యం ఉంటుంది. ఫిజిక్స్‌లో కూడా సమాన మార్కులు వస్తే రసాయనశాస్త్రం (కెమిస్ట్రీ)లో మార్కులను, అప్పటికీ ఫలితం తేలకపోతే అపుడు జీవశాస్త్రం మార్కులను పోలుస్తారు. మూడు సబ్జెక్టుల్లోనూ సమాన మార్కులు ఉంటే కంప్యూటరైజ్ లాటరీ పద్ధతిలో మెరిట్ ర్యాంకును ఖరారు చేస్తారు. ర్యాంకు నిర్ధారణలో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని ఎన్ఎంసీ నిర్ణయించింది. నీట్‌లో సమాన మార్కులు సాధించిన అభ్యర్థుల విషయంలో ఇటువంటి వరకు తొలుత బయాలజీ, తరువాత కెమిస్ట్రీ చివరగా ఫిజిక్స్ మార్కులను పోల్చి చూసేవారు. అప్పటికీ ఫలితం తేలకపోతే విద్యార్థి పుట్టిన తేదిని బట్టి వయసులో పెద్దవారికి మెరుగైన ర్యాంకును ఖరారు చేసేవారు. తాజా సవరణల విషయాన్ని ఇటీవల జారీ చేసిన గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్స్–2023లో పేర్కొన్నారు. నూతన నిబంధనలు వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. అంటే 2024-25 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి రానుంది. ఇందుకు సంబం ధించిన తుది నిర్ణయాన్ని ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, జాతీయ వైద్య మండలి తీసుకుంటాయని కేంద్ర అధికార వెల్లడించాయి.

# గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి

### సిఎం, డిజిపిలకు ఎమ్మెల్యే రాజాసింగ్ వినతి

**హైదరాబాద్ (గోషామహాల్), జూన్ 18, ప్రభాతవార్త:** రాబోయే బక్రీద్‌కు గోవుల అక్రమ రవాణాకు తెలంగాణ పోలీసులే సహకరిస్తున్నారని గోషామహాల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఆరోపించారు. గోషామహాల్ ఎమ్మెలే టి.రాజాసింగ్ సోషల్ మీడి యాలో విడుదల చేసిన విడియో వైరల్‌గా మారింది. ఈ నెల 27న జరిగే బక్రీద్‌కు వేల గోవులు కోతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన లోనయ్యారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలుచేయడం లేదని రాజాసింగ్ అగ్రహం వ్యక్తం చేశారు. మేకలు, గొర్రెలు కోసుకుని బక్రీద్ సంబరాలు చేసుకుంటే ఇబ్బంది లేదన్నారు. కనీసం ప్రభుత్వం ఆవులు, దూడల రక్షణకు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎక్కడా చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేయ లేదన్నారు. ప్రభుత్వానికి చేతకాకపోతే తామే రంగంలో దిగి ఆవులను, దూడలను రక్షించుకుంటామన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి కెసిఆర్, డిజిపి అంజనీకుమార్‌లకు విన్నవిస్తున్నట్లు తెలిపారు. మతపరమైన గొడవలు జరిగితే అందుకు పూర్తిబాధ్యత ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

### జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో

# కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఆదివారం విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్‌డ్–2023 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెనన కేటగిరిలో మొదటి 100 లోపు 4 ర్యాంకులు సాధించారు. వి ధీరజ్ సాత్విక్ రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 38వ ర్యాంక్, డి ఫణీంద్రనాదరెడ్డి 65వ ర్యాంక్, ఎన్ ధర్మతేజ రెడ్డి 81 ర్యాంక్, ఎన్ ప్రిన్స్‌బ్రహ్మం రెడ్డి 97వ ర్యాంకులు సాధించారు. ఇంతేకాకు మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 5, 16, 17, 25, 28, 31, 36, 37, 53, 54, 57, 59, 65, 72, 79, 81, 86, 89, 97 వంటి ర్యాంకులు 21 ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థయాజమాన్యం అభినందనలు తెలిపారు.

# రూ.లక్ష సాయం కోసం వృత్తిదార్ల ఇక్కట్లు

### తహశీల్దారు, మీసేవా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరుకు సంబంధించి దరఖాస్తులు కుప్పలుతెప్పలుగా వస్తున్నాయి. ఇదే సమయంలో ఇందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవ పత్రాల కోసం వృతిదార్లు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ తహశీల్దార్ కార్యాలయాలతోపాటు, మీ సేవా కేంద్రాలు దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయి. దీనికి తగినట్లుగా సర్వర్లు పనిచేయక దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఒక పక్క ధృవ పత్రాలు రాక, మరోపక్క ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20 చివరి తేదీ కావడంతో రాత్రి, పగలు తహశీల్దారు కార్యాలయాల వద్ద లబ్దిదారులు పడిగాపులు పడుతున్నారు. ఈ పత్రాల కోసం వారాల తరబడి తహశీల్దారు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నా నేరుగా అధికారులను కలిస్తే తప్ప ధృవీకరణ పరత్రాలు ఇవ్వడం లేదని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకునే గడువు ముగిసే తేదీ దగ్గర పడుతున్న తరుణంలో ధృవీకరణ పత్రాల కోసం వేలాది మంది వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారు. ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు వాపోతున్నారు. కాగా దరఖాస్తు తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వృత్తిదారులు వత్తిడి లోనవుతున్నారు. దీంతో తహశీల్దారు కార్యాలయాల్లో సిబ్బందితో వాగ్వావాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ తహశీల్దారు కార్యాలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని వృత్తిదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# 'వృత్తి కులాలకు ఆర్థిక సహాయం' దరఖాస్తు గడువు పెంచాలి

### బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగులకు తమ్మినేని లేఖ

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వృత్తి కులాలకు ఆర్థిక సాయం పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ఆదివారం లేఖ రాశారు. బీసీ కులాల వారికి వృత్తుల ఆధునీకరణ, పనిముట్లు, ముడి సరుకుల కొనుగోలు కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలన్న ప్రభుత్వం నిర్ణయం అభినందనీయమన్నారు. ఆర్థిక సాయం కోసం జూన్ 6వ తేదిన జీవో జారీ చేసి జూన్ 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారని గుర్తు చేశారు. దరఖాస్తు సమయంలో కులం, ఆదాయం, నివాస ధృవపత్రం, ఆధార్, రేషన్ కార్డు జతపరచాలని ఉంది. ఆదాయ పత్రాల కోసం చేసుకున్న పేదలు మండల కేంద్రాల చుట్టూ రోజుల తరబడి పడిగాపులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని తమ్మినేని తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో కూడా జనం క్యూ కడుతున్నారని సర్టిఫికెట్స్ జారీ చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దీంతో వెబ్‌సైట్ ఓపెనింగ్‌లో సమస్యలు ఉంటున్నాయని చెప్పారు. కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఇవ్వకపోవడం కూడా సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకోవడానికి గడువును జూన్ నెలాఖరు వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

**పేదలు, మహిళలను వెంటనే విడుదల చేయాలి: తమ్మినేని**

హయత్‌నగర్ మండలం సాయబ్‌నగర్‌లోని ప్రభుత్వ భూమిలో ఇంటిస్థలం కోసం పోరాడుతున్న పేదలపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ చార్జీ చేయడంతో పాటు వారిరి అరెస్టు చేసి అర్థరాత్రి జైలుకు పంపడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. వెంటనే వారందరిని బేషరుతుగా విడుదల చేయాలని తమ్మినేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 శ్రీచైతన్య సంచలన విజయం

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1, 2, 3, 4, 7 ర్యాంక్‌లు సొంతం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** శ్రీచైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్ వావిలాల చిద్విలాస్ రెడ్డి, ఆలిండియా 2వ ర్యాంక్ రమేష్ సూర్య తేజ, ఆలిండియా 3వ ర్యాంక్ కర్ల రిషి, ఆలిండియా 4వ ర్యాంక్ రాఘవ్ గోయల్, ఆలిండియా 7వ ర్యాంక్ బి అభినవ్ చౌదరి సాధించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్–10లోపు 5(తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థలకు రాలేదు), టాప్100లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సారి ఐఐటీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో బాలికల ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఇఇ) అడ్వాన్స్‌డ్–2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో బాలికల విభాగంలో ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్తఓపాటు ఓపెన్ కేటగిరీలో బాలాజీ రెడ్డి నాగిరెడ్డి 9వ ర్యాంక్, ఉజ్వల్ శంకర్ 11వ ర్యాంక్, యువరాజ్ గుప్తా 13వ ర్యాంక్, చైతన్య మహేస్ 15వ ర్యాంక్, సమీర్ అరవింద్ పాటిల్ 20వ ర్యాంక్‌లతోపాటు 22, 25, 26, 28, 33, 34, 35, 37, 43, 44, 45, 46, 47, 56, 58, 61, 69, 71, 72, 78, 87, 90, 93, 99 వంటి టాప్ 100లోపు 29 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరిల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1, 1, 1, 2, 2, 3, 4, 4, 5, 6, 8, 8, 9, 10, 11 వంటి 11 లోపు 15 ర్యాంకులు, 100 లోపు 106 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 1,80,000 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్ష ఫలితాలోలన అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాతవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు. మారు తున్న విద్యా విధానాలకు అనుగు ణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.



# గాలిలో కోటలు నిర్మిస్తున్న కాంగ్రెస్ నేతలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేం ఏం జరుగుతుందో ట్రైలర్‌లోనే కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. తెలంగాణలో జరిగిన ఉప ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన విషయం మరిచిపోయి, ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. క్రైమ్, కరప్షన్, టిపిసిసి కళంకిత రాజకీయ నాయకులు గాలిలో కోటలు నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చూస్తున్నామన్నారు. అక్కడ వారు హిందువులపై మతమార్పిడి నిరోధక చట్టాన్ని రద్దు చేశారన్నారు. హెడ్గేవార్, సావర్కర్ చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో తీసేసి ఓసామా బిన్ లాడెన్, కసబ్ లాంటి ఉగ్రవాదులపై చాప్టర్ చెబుతారా అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ బియ్యం పంపిణీ పథకం లోపభూయిష్టంగా ఉందన్నారు. తెలంగాణలో పెన్షన్లు, ధరణి, సంక్షేమ పథకాలపై అనిశ్చితి ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకుంటే సంక్షేమ పథకాలు రావని కెసిఆర్ చెబుతూ ప్రజల్ల అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే సామాజిక భద్రత పథకాలను కొనసాగిస్తామన్నారు. అన్ని లోపాలను సరిదిద్ది, రాజకీయ నాయకులను వారి కుటుంబాలకు కాకుండా ప్రజలకు మాత్రమే ఉపయోగించేలా వాటిని మరింత మెరుగుపరుస్తామన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీలను చేపట్టాలి

### పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

### బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) డిమాండ్ చేసింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ఉండేలాగ వెంటనే నూతన పీఆర్సీ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శి చైతన్య ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగిందని ఆయన తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించినట్టు తెలిపారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదలీలకు సంబంధించిన కోర్టులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించి కోర్టులోని అంశాలను రాజీ సూత్రంతో పరిష్కరించి ఉపాధ్యాయులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. సంవత్సరల తరబడి ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలన్నారు. జులై నెలతో పీఆర్సీ గడువు ముగుస్తున్నందున వెంటనే పీఆర్సీ కమిటీని 20 శాతం ఐఆర్‌తో ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను తీసుకోవల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించి మంచి విద్యా సంవత్సరాన్ని అందించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

# రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేస్తోన్న సిఎం

### ఎల్‌బి స్టేడియాన్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తే నిరాహారదీక్ష చేస్తా: విహెచ్


**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 18, ప్రభాతవార్త:** క్రీడా మైదానాలను సిఎం కెసిఆర్ తన పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకుంటూ క్రీడల పట్ల, క్రీడా మైదానాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉమ్మడి రాష్ట్ర క్రీడల శాఖ మాజీమంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు ఆరోపించారు. నగరంలోని ఎల్‌బి స్టేడియంను 9 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకోవడంతో క్రీడాకారుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఫతేమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరొకసారి ఎల్‌బి స్టేడియంను కెసిఆర్ సొంత పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తే సహించేదిలేదని, తాను నిరాహారదీక్షకు పూనుకుంటానని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా జరిగే వివిధ కార్యక్రమాల్లో క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. అసలు క్రీడల ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చేసిన కెసిఆర్ జిల్లా కేంద్రాల్లో క్రీడల అభివృద్ధి కార్యాలయాలే లేవని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటాలో క్రీడాకారులకు రిజ ర్వేషన్‌లను అమలు చేయడంలేదని, ఆనేక క్రీడామైదానాలు కబ్జాలకు గురయ్యా యని వి.హనుమంతరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ క్రీడల అభివృద్ధి కోసం ఎంతోకృషి చేసిందని ఆయన వివరించారు. రాజీవ్‌గాంధీ 18 సంవత్సరాల యువతకు ఓటుహక్కు కల్పించారని గుర్తుచేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని, తాను ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ సహకారంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణకు హరితహారం

### తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

### రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం

### రూ.700కోట్లతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టుల ఏర్పాటు



**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు మరేదైనా చేద్దాం అనే ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్తు తరాలకు, భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధిని చేయడమే ఒక మార్గం. వాతావరణ సమతుల్యం ఉండాలంటే 33శాతం పచ్చదనం తప్పనిసరి. పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగు అవుతున్నాయి. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గిపోతుంది. ఓజోన్ పొర క్షిణించిపోతుంది. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వాటి ప్రభావాలను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో ప్రతిష్ఠాత్మక తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని 2015లో శ్రీకారం చుట్టింది. తెలంగాణలో అటవీ విస్తీర్ణ 24శాతం 33శాతంకు పెంచే లక్ష్యం తెలంగాణ ప్రభుత్వం 2015-16లో తెలంగాణాకు హరితహారం కార్యక్రమానికి అంకురార్పన చేసింది. కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను, రైతులకు భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంలా మలచి ముందుకు నడుపుతుంది. హరితహారంలో రాష్ట్రంలో మొత్తం 230 కోట్లు మొక్కలు నాటలనే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. చైనా, బ్రెజిల్ తరువాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా ఖ్యాతికెక్కింది. ఈ కార్యక్రమంలో చేపట్టడంలో పర్యావరణ సమతుల్య కాపాడుకోవడంతో పాటు జీవనోపాది కల్పన, మంచి వర్షపాతం నమోదు అవుతుంది.

ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి, మొక్కలను నాటి వాటిని రక్షించి, గ్రామంలో పచ్చదనాన్ని పెంచి, పరిశుభ్రతను కాపాడాలని ఆ చట్టంలో పేర్కొన్నారు. సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు హరిత రక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షిస్తారు. అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, సంస్థాగత ప్లాంటేషన్, హోమ్ స్టెడ్ ప్లాంటేషన్, ఆగ్రో ఫారెస్ట్రీ ఫ్లాంటేషన్ పేరుతో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇటీవల సవరించిన పంచాయతీరాజ్ చట్టం 2018, మున్సిపల్ చట్టం 2019లో పర్యావరణ సముత్యల కాపాడేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించి పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత తొమ్మిదేళ్లలో రికార్డు స్థాయిలో 273 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. 2015-16లో తెలంగాణలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి అది 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం ఫలితంగా రాష్ట్రంలో 7.70శాతం పెరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక నర్సరీతో పాటు 19,472 పల్లె ప్రకృతి వనాలు, 2275 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. రహదారులకు ఇరువైపులా మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచడం జరుగుతుంది. పట్టణాల్లో 700కోట్ల రూపాయల వ్యయంతో 179 చోట్ల అర్బన్ ఫారెస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం వినూత్నంగా వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో హరితనిధి ఏర్పాటు చేసింది. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ హరితనిధిలో భాగస్వాములయ్యారు. వీరందరి నుంచి సేకరించిన మొత్తంలో హరితనిధి ఏర్పాటయింది. హరితనిధికి నోడల్ ఏజెన్సీగా అటవీశాఖ వ్యవహరిస్తుంది. ప్రభుత్వం సంకల్పనాకి ప్రజల సహకారం తోడవడంతో పాటు తెలంగాణకు హరితహారం కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగుతుంది. సుమారు ఒక లక్ష కిలోమీటర్ల మేర రాష్ట్ర వ్యాప్తంగా రహదారి వనాలను(అవెన్యూ ప్లాంటేషన్) ఏర్పాటు చేయడం జరిగింది. 13.44 లక్షల ఎకరాల క్షిణించిన అడవులను పునరుద్దరణ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 19న తెలంగాణ హరితోత్సవాన్ని జరుపుకుంటున్నాము. అన్ని గ్రామాలు, పట్టణాల్లో తొమ్మిదవ విడత హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తుంది. తొమ్మిది విడతలో భాగంగా భాగంగా 19,29కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యాన్ని నిర్దేశించింది.



రాజస్థాన్‌లోని జలోర్ జిల్లాలో బిపర్జాయ్ బాధితులను తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# చౌదరి వెనుక ఇంకెందరు?

>> తీసుకుంటే అ తని ఎదుటే అతనితో డ్రగ్స్‌కు సంబంధించి వాట్సాప్ చాటింగ్ చేసిన వారిని ఎదురుగా వుంచి విచారించాలని కూడా పోలీసులు భావిస్తున్నారు. ఇదిలావుండగా టాలీవుడ్ నిర్మాత చౌదరి కొకైన్‌తో దొరికిపోయిన తరువాత అంతకు ముందు సెల్‌ఫోన్ ద్వారా అతను జరిపిన వాట్సాప్ చాటింగ్ ఆధారంగా ఈ కే సులో లింకులున్న వారిని పోలీసులు విచారించాలని భావిస్తున్నారు. ఈ వ్యవహారం ఒకరకంగా 2017 నాటి టాలీవుడ్ డ్రగ్స్ కేసును తలపిస్తోంది. అప్పట్లో కెల్విన్ అ నే నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ పట్టుబడగా అతన్ని విచారించగా తాను అనేక మంది నటులకు డ్రగ్స్ విక్రయించానని చెప్పాడు. దీని తరువాత తెలుగు సినీ రంగానికి చెంది న 50 మంది వరకు నటులు, డైరక్టర్లు ఇతర ప్రముఖులను అబ్కారీ శాఖ విచారించింది. ఇందులో కొందరి రక్త నమూనాలను, తల వెంట్రుకలను, గోళ్లను కూడా సేక రించి ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపింది. అప్పట్లో ఈ ఘటన తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. అయితే దీని తరువాత ఈ వ్యవహారం అనేక మలుపులు తిరిగి చివరకు ఈ కే సులో అనుమానితులు, నిందితులుగా అబ్కారీ శాఖ పేర్కొన్న వారిని సర్కారు బాధితులుగా ప్రకటించి వారందరికి ఊరటనిచ్చింది. దీని తరువాత ఇదే కేసును మూ డేళ్ల క్రితం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంటట్ (ఈడీ) మరోమారు విచారించి ఆ విభాగం కూడా అందరికి క్లీన్ చిట్ ఇచ్చింది. ఇక తాజాగా చౌదరి వ్యవహారం ఇ ప్పుడు తెరపైకి వచ్చింది, ఇతని వాట్సాప్ డేటాలో అనేక మంది డ్రగ్స్ కొన్నట్లు వున్నారు. వీరిని పోలీసులు విచారించి నిందితులుగా చేర్చే వీలుంది. ఇప్పుడు సర్కారు ఏం చేస్తుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. 2017 తరహాలో అందరికి క్లీన్ చిట్ ఇస్తారా...? లేదా దోషులుగా తేల్చి శిక్షలు పడేలా చూస్తారా...? అనేది చూడాల్సి వు ంది.

# పాతబస్తీలో కాల్పులు

>> ఏసిపి దామోదర్‌రెడ్డి కథనం ప్రకారం.....పాతబస్తీ మగర్‌కీ గల్లీ ప్రాంతానికి చెందిన మసూద్ అలీ నా ్యయవాది.కాగా అదే ప్రాంతంలో కొంత మందికి వారసత్వ ఆస్థిగా కొనసాగుతూ వచ్చిన స్థిరాసి_ త కలిగి ఉన్నారు.కాగా ఆ ఆస్థిలో వాటాదారులుగా కొనసాగుతున్న పలువురు తమ వాటాలను విక్రయించటానికి సిద్ధమయ్యాడు..అందులో భాగంగా అర్బత్ అనే వ్యక్తికి వారసత్వంగా వచ్చిన ఆస్థిని విక్రయించటానికి వాటాదారులు నిర్ణయించుకున్నారు.అర్ఫత్ కొనుగోలు చేసిన ఇళ్లలోకీ వెళ్లటానికి ప్రయత్నిస్తున్న సమయంలో న్యాయవాది మసూద్ అలీ అర్భత్‌ను అడ్డుకుంటు వస్తున్నాడు.తాను యానభై లక్షల రూపాయలకు ఇంటిని ఖరీదు చేశానని,ప్రక్కనే ఉన్న మీర్ మసూద్ అలీ ఖాన్ ఇంట్లోకి వెళ్ల_కుండ అడ్డుకుంటున్నాడని ఈ విషయమై అర్ఫత్ గత శనివారం మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిరద్యాదు చేశాడు.కాగా శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అర్ఫత్ తాను కొనుగోలు చేసిన ఇంట్లోకి వెళ్లటానికి మరో సారి ప్రయత్నించాడు.ఈ విషయాన్ని గ్రహించిన న్యాయవాది మీర్ మసూద్ అలీ తన కుటుంబ సభ్యులైన ముర్తుజా అలీఖాన్,హసీమున్నీషాలు రాళ్లు,కర్రలతో దాడులకు పాల్పడ్డారు.మీర్ మసూద్ అలీ ఖాన్ తన లైసెన్స్ గన్‌ను తీసుకుని గాలిలోకీ కాల్పులు జరిపా డు.దీంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురియ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మీర్ మసూద్ అలీ,ముర్తుజాలను అదుపులోకీ తీసుకు న్నారు.దాడిలో గాయపడిన ఇద్దరు మహిళలను పోలీసులు చికిత్స నిమిత_ం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

23న నుంచి 'అనంత'లో

# చంద్రబాబు బస్సుయాత్ర

## విజయవాడకు తరలి వెళ్లిన టిడిపి నేతలు

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23వ తేది నుంచి అనంతపురం జిల్లాలో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. టిడిపి కార్యకర్తల్లో జోష్ నింపనున్నారు. గత నెలలో టిడిపి యువనేత నారా లోకేష్ జిల్లాలో పాదయాత్ర నిర్వహించి టిడిపి కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన నియోజకవర్గాల్లో అధికార వైసీపీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. ఒకవైపు అధికార వైసీపీ అవినీతిక్రమాలను విమర్శిస్తూ మరోవైపు టిడిపి కార్యకర్తలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ యత్నించారు.

ప్రస్తుం అదే టెంపోను కొనసాగించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బస్సు యాత్రకు శ్రీకారం చుట్టాలని అందులో అనంతపురంజిల్లా నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. ఒకవైపు ఇప్పటికే కోస్తా జిల్లాలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జనంలోకి వెళ్లి ప్రభుత్వంపై నిప్పులు కురిపిస్తున్నాడు. మరోవైపు అదే స్థాయిలో ప్రజల్లో దూసుకెళ్లేందుకు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23 నుంచి అనంతపురం జిల్లా కదిరి నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకోవడం విశేషం. టిడిపి అధినేత చంద్రబాబు బస్సు యాత్ర సంబంధించి అధికారికంగా షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. టిడిపి వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అనంతపురం జిల్లాలో నియోజక వర్గాల వారీగా చంద్రబాబునాయుడు బస్సు యాత్ర వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 23న కదిరి, 24న పుట్టపర్తి, 25 పెనుకొండ, 26 మడకశిర, 27న కళ్యాణదుర్గం, 28న రాయదుర్గం, 29న ఉరవకొండ, 30న అనంతపురం, 31న రాప్తాడు, జులై 1న శింగనమల, జులై 2న గుంతకల్లులో నిర్వహించనున్నారు.

# ఎండ మంటల్లో జనం విలవిల

>> జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. మూడు రోజులుగా వడదెబ్బ కారాణంగా ఇక్కడ 400 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఇప్పటి వరకు 54 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్ 15న 23 మంది మరుసటి రోజు 20 మంది, తాజాగా 11 మంది ప్రాణాలు కోల్పోయారని బల్దియా జిల్లా వైద్యాధికారులు వెల్లడించారు. అయితే వారి మరణానికి అనేక అంశాలు కారణమని, అందులో వడదెబ్బ కూడా ఒకటి అని చెప్పారు. జ్వరం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఇతర కారణాలతో బాధితులు అసుపత్రిలో చేరుతున్నారని... గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్,డయేరియాలతో చనిపోతున్నారని తెలిపారు. ఇక బిహార్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి. గత మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది చనిపోగా.... రాజధాని పట్నాలోని 35 మంది ప్రాణాలు కోల్పోయారు. నలందా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 19మంది,పిఎంఎస్‌హెచ్‌లో 16 మంది మృత్యువాత పడ్డారు. మరో తొమ్మిది మరణాలు ఇతర జిల్లాల్లో నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్నా,షేక్‌పురాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత కొనసాగుతున్న దృష్ట్యా అక్కడి విద్యాసంస్థలకు జూన్ 24 వరకు సెలవులు పొడిగించారు.

ఉత్తరప్రదేశ్,బిహార్,తమిళనాడు,మధ్యప్రదేశ్, జార్కండ్,మహారాష్ట్రలోని విదర్బ, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజులు వేడిగాలుల తీవ్రత పెరుగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వేడిగాలుల నేపథ్యంలో బిహార్‌లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విదర్భలో కొన్ని ప్రాంతాల్లో చాలా వేడి గాలులు వీస్తాయని, పశ్చిమబెంగాల్, జార్కండ్ లో వచ్చే మూడు రోజులు వేడి మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

కోస్తా ఆంధ్రప్రదేశ్,యానాం,తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,తూర్పు మధ్యప్రదేశ్‌లో రాబోయే రెండు రోజుల పాటు వేడిగాలులు వీస్తాయని తెలిపింది. తెలంగాణ, తమిళనాడు,పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రానున్న 24 గంటల పాటు వేడిగాలులు వీస్తాయని పేర్కొంది. మరోవైపు బిహార్‌లో హీట్‌వేవ్ గత11 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. అంతకుముందు 2012లో 19 రోజుల పాటు నిరంతరంగా వేడిగాలులు వీచాయి. ఈసారి 20 రోజులుగా వేడిగాలులు వీస్తున్నాయి. మరోవైపు తీవ్ర ఎండల నేపథ్యంలో జార్కండ్‌లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గోవా,చత్తీస్‌గఢ్, ఎండవేడిని దృష్టిలో ఉంచుకొని సెలవులు పొడిగించాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు ఒంటిపూట సెలవులు కొనసాగిస్తున్నారు. తెలంగాణలోని పలుల జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్,ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్,జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి,భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట,మహబూబాబాద్, వరంగల్,హన్మకొండ జిల్లాల్లో రాగల మూడు రోజుల పాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఆ మూడు రోజుల పాటు అత్యవసరమైతే తప్ప పగటిపూట జనం ఇళ్ల నుంచి బయటకి రావద్దని హెచ్చరించింది. నిత్యం పచ్చదనం,నీటి వనరులతో కూల్‌కూల్‌గా ఉండే ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా ఆదివారం భగ్గున మండిపోయింది.

ఈస్ట్‌లో అత్యధికంగా 45.4 డిగ్రీల టెంపరేచర్లు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లాలో 45.3 డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు,మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

# టిజెఎస్‌ను విలీనం చేయం

>> మాట్లాడారు. తెలంగాణ బచావో యాత్రను ఈనెల 21, 22తేదీలలో ప్రో.జయశంకర్ స్వగ్రామం అక్కంపేట నుంచి మేడారం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ బాధితులు, పోడు భూముల సమస్యల పరిష్కారం కాలేదన్నారు. రైతులకు రుణమాఫీ, ధరణి సమస్యలను ఇంకా పరిష్కరించలేదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ బచావో యాత్ర చేస్తున్నామని అన్నారు. అందరం కలిసి కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పైసలతో రాజకీయాలు చేస్తే కాంట్రాక్టర్లు బతుకుతున్నారని, ప్రజలు బతకడం లేదన్నారు. పైసలు రాజకీయాలను పతనంచేస్తున్నాయని, రాజకీయ నాయకులు బాగుపడుతున్నారన్నారు. ప్రజలను కదిలించే విధంగా ప్రచారం చేస్తామని, రాజకీయాలను మారుస్తామన్నారు. టిఎస్‌పిఎస్‌సి సభ్యులపై దర్యాప్తు చేయకుండా మళ్లీ వాళ్లతోనే నోటిఫికేషన్‌లు ఇస్తే మళ్లీ లీక్‌కాకుండా ఉంటుందా అంటూప్రశ్నించారు.

ధరణి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, సమస్యలను పరిష్కరించాలంటూ లక్షలాది దరఖాస్తులు వస్తునాయన్నారు. తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందుకే తెలంగాణ బచావో సదస్సులు చేస్తున్నామని, ఈ సదస్సులో సమస్యలను లేవనెత్తుతామన్నారు. రింగ్ రోడ్డు కోసం కొట్లాడుతామన్నారు. రియల్‌ఎస్టేట్ కోసం రీజినల్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారా అంటూప్రశ్నించారు. ప్రజా సమస్యలపై కొట్లాటాలు చేస్తామని, ఈ ర్యాక్రమాలలో కలిసి వచ్చే వాళ్లతో కలిసి పోరాటంచేస్తామన్నారు. ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ జన సమితి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ చోట్ల పోటీ చేస్తామన్నారు.

**టిజెఎస్ నూతన కమిటీ**

ఉపాధ్యక్షులుగా పిఎల్ విశ్వేశ్వర్, బద్రోద్దిన్, రాజా మల్లయ్య, అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కుంట్ల ధర్మర్జున్, గోపాగాని శంకర్‌రావు, బైరి రమేష్, రమేష్ ముదిరాజ్, మొగడం పల్లి అషప్ప, ముక్కెర రాజు, పల్లె వినయ్‌కుమార్, అధికార ప్రతినిధులు దోలి సత్యనారాయణ, మారబోయిన్ శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సయ్యద ముజయిద్, సత్యనారాయణ, బాబన్న, రామరథం, సెక్రటరీలు ప్రకాష్‌గౌడ్, ఆఫీస్ సెక్రటరీలు హన్మంతరెడ్డిలు ఉన్నారు. కాగా వీరంత మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



మణిపూర్‌లోని విష్ణుపూర్‌లో ఆదివారం హింసాకాండను నిరసిస్తూ కాగడాలతో ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

# జెఇఇలో తెలుగు సత్తా

>> చేయనున్నారు. దేశ వ్యాప్తంగా జూన్ 4న జేఈఈ-2023 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,89,744 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,80,372 మంది రెండు పేపర్లకు హాజరయ్యారు. వారిలో 43,773 మంది అర్హత సాధించినట్టు ఐఐటీ గువహటి ప్రకటించింది. ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకుగానూ 341 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు.

బాలికల విభాగంలో హైదరాబాద్ జోన్‌కి చెందిన నాగభవ్యశ్రీ 360 మార్కులకు గానూ 298 మార్కులను సాధించి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,46,111 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,727 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 36,264 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంలో 43,633 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 40,645 మంది పరీక్షకు హాజరయ్యారు.. అందులో కేవలం 7509 మంది మాత్రమే అర్హత సాధించారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి 10,432 మంది, ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 9290 మంది, ఐఐటీ బాంబే జోన్ నుంచి 7957 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్-2023కి అర్హత సాధించారు.

**దేశంలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు..**

23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్ఐటీల్లో 23,994 సీట్లు.. 26 ఐఐఐటీల్లో 7126 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 6,759 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567 సీట్లు.. ఎన్ఐటీల్లో 749 సీట్లు, ఐఐఐటీల్లో 625 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఆర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించిన అభ్యర్థులు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు 11,12 తేదీల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి సెప్టెంబర్ 14న ఏఏటీ పరీక్షను నిర్వహించనున్నారు. వారి ఫలితాలను సెప్టెంబర్ 17న విడుదల చేయనున్నారు.

**టాప్-10 ర్యాంకర్ల వివర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జోన్ |
|---|---|---|
| 1. | వావిలాల చిద్విలాస్‌రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 2. | రమేష్ సూర్య తేజ | ఐఐటీ హైదరాబాద్ |
| 3. | రిషి కల్రా | ఐఐటీ రూర్కే |
| 4. | రాఘవ్ గోయల్ | ఐఐటీ రూర్కే |
| 5. | అడ్డగడ వెంకట శివరామ్ | ఐఐటీ హైదరాబాద్ |
| 6. | ప్రభవ్ ఖండేల్‌వాల్ | ఐఐటీ ఢిల్లీ |
| 7. | బిక్కిన అభినవ్ చౌదరి | ఐఐటీ హైదరాబాద్ |
| 8. | మలై కెడియా | ఐఐటీ ఢిల్లీ |
| 9. | నాగిరెడ్డి బాలాజీ రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 10. | యక్కంటి ఫణివెంకట మణీందర్‌రెడిన | ఐఐటీ హైదరాబాద్ |

## వారం - వర్జ్యం

19-6-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర
పాడ్యమి ఉ.09-36; ఆరుద్ర సా.06-58
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థికంగా ఆశించిన ఫలితాలు పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వుండండి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**కన్య:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పరిష్కారమవుతాయి. శ్రమ అధికం.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

>> తుపాను మిగిల్చిన విషాదం, విధ్వంసం గురించి గుజరాత్‌లోని కచ్‌ప్రజలు సత్వరమే కోలుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తంచేసారు. రెండు దశాబ్దాలక్రితం సంభవించిన విధ్వంసకర భూకంపంనుంచి కచ్‌కోలుకోగలదా? అని అప్పట్లో సందేహాలు వ్యక్తం అయ్యాయని, కానీ స్థానికులు ఈ అనుమానాలను పటాపంచలు చేసారన్నారు. కొన్నేళ్లుగా భారత విపత్తు నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడిందని అన్నారు. తన అమెరికా పర్యటనలోభాగంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. అంద రూ యోగాను అలవరుచుకోవాలని దానిని దిన చర్యలో భాగంచేసుకోవాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# నిధుల వేటలో సర్కార్

>> భావిస్తోంది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా.

అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. ఇందుకు బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి మరోపక్క పీఆర్సీ విషయంలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఖజానాకు మరింత నిధుల అవసరం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఏదో విధంగా ఆదాయం తీసుకురావలని వివిధ శాఖలకు లక్ష్యాలను నిర్ధారించినట్లు తెలియవచ్చింది.

# రెండో పంపు ట్రయల్ రన్ సక్సెస్

>> రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హర్షం ప్రకటించారు. ఈ ట్రయల్ రన్‌ను ప్యాకేజీ 9 ఈఈ గంగం శ్రీనివాస్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బాగంగా ప్యాకేజీ 9లో నిర్మించిన మల్కపేట రిజర్వాయర్‌ను పక్షం రోజుల్లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. గత నెల మే 23న మొదటి పంపు ట్రయల్ రన్ విజయవంతం కాగా రెండో పంపు కూడ ట్రయల్ రన్ విజయవంతం అయింది. దీంతో మల్కపేట రిజర్వాయర్ ప్రారంభోత్సవానికి సిద్ధం అయింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 889359
2nd Prize Rs.7000/- 24753
3rd Prize Rs.3500/-
16147 29525 31983 50677 74385
82519 85914 90700 94304 98998
4th Prize Rs.200/-
0892 1640 3328 3512 3885 4403 4842
7053 8379 8880
5th Prize Rs.100/-
0624 1134 2589 5450 5708 5766 6117
6609 6950 6971
6th Prize Rs.50/-
0057 1084 2337 4197 6020 7844 9060
0245 1130 2686 4577 6135 7850 9158
0289 1151 2690 4604 6162 7886 9275
0312 1167 2779 4670 6205 8005 9300
0482 1334 2925 4919 6274 8122 9554
0503 1335 3048 4947 6433 8312 9573
0525 1393 3069 5212 6460 8426 9577
0534 1447 3175 5274 6884 8437 9724
0585 1528 3384 5281 6938 8479 9801
0662 1550 3511 5343 6974 8524 9804
0772 1770 3578 5403 7115 8747
0796 1772 3623 5449 7347 8863
0861 1823 4120 5512 7426 8932
0969 1986 4160 5610 7559 8961
1065 2135 4163 5800 7646 9016

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 358871
2nd Prize Rs.7000/- 38166
3rd Prize Rs.3500/-
03826 10051 15171 28980 32779
44876 50271 69955 78265 96260
4th Prize Rs.200/-
0131 0856 1568 1656 2092 2582 2587
3298 7665 8276
5th Prize Rs.100/-
0763 2187 3231 4046 4440 4495 6234
6823 7656 8472
6th Prize Rs.50/-
0083 1202 3366 4705 6486 7832 8900
0148 1349 3407 4734 6501 7837 8911
0255 1410 3435 4883 6671 7853 9001
0276 1553 3574 4903 6723 7931 9378
0297 1768 3588 5045 6828 7951 9416
0313 1952 3935 5264 6940 7991 9559
0458 2088 3988 5450 7144 8033 9673
0533 2120 4062 5753 7160 8061 9689
0544 2518 4139 5758 7207 8084 9773
0554 2527 4205 5806 7216 8231 9917
0572 2571 4402 5981 7434 8374
0584 2799 4410 6014 7440 8557
0783 2849 4575 6313 7472 8679
0964 3154 4584 6439 7553 8839
1151 3341 4669 6455 7743 8878

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 625673
2nd Prize Rs.7000/- 51792
3rd Prize Rs.3500/-
00566 04856 06229 20023 25376
39678 70475 73096 73525 89925
4th Prize Rs.200/-
0512 1280 2241 3496 3572 3894 4085
7849 9140 9682
5th Prize Rs.100/-
0891 2545 4259 6691 7318 7774 7823
8007 8165 9906
6th Prize Rs.50/-
0108 2746 4248 5311 6220 7747 9312
0231 2982 4441 5354 6315 7771 9354
0275 3015 4502 5392 6327 7782 9357
0307 3091 4535 5496 6351 7825 9470
0766 3106 4588 5500 6466 7859 9516
0811 3367 4635 5674 6498 7863 9811
0873 3378 4652 5744 6587 7914 9817
1019 3564 4669 5774 6784 8512 9818
1215 3764 4678 5842 7008 8518 9827
1572 3810 4683 5869 7405 8569 9854
1777 3857 4737 5892 7411 8795
2195 3924 4878 6043 7593 8948
2247 4003 5097 6070 7666 8973
2458 4092 5128 6113 7670 9174
2532 4242 5228 6153 7739 9268

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 156734
2nd Prize Rs.7000/- 70589
3rd Prize Rs.3500/-
08797 15918 20228 48740 62052
71173 74055 88216 96459 98981
4th Prize Rs.200/-
0010 1735 3542 5168 6398 6766 7258
8218 9455 9928
5th Prize Rs.100/-
0886 1258 2089 2279 2326 3078 3495
4674 4903 8135
6th Prize Rs.50/-
0067 1295 3153 4646 6103 7012 9099
0137 1547 3299 4721 6124 7062 9192
0186 1600 3392 4897 6138 7096 9274
0227 1709 3440 5048 6168 7304 9369
0323 1763 3443 5063 6239 7414 9483
0332 1990 3468 5372 6259 7455 9563
0455 2050 3505 5381 6347 7612 9627
0605 2229 3507 5456 6421 8005 9668
0696 2234 3549 5603 6438 8167 9676
0767 2368 3813 5638 6458 8180 9913
0902 2431 3862 5669 6460 8555
0971 2473 4017 5825 6601 8584
1002 2638 4079 5868 6618 8660
1107 2721 4433 5939 6723 8759
1282 2952 4572 6063 6947 8775

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 224892
2nd Prize Rs.7000/- 30100
3rd Prize Rs.3500/-
10475 10783 14621 32447 42377
46033 48969 77917 90385 90487
4th Prize Rs.200/-
0833 1411 4096 5924 6462 6872 7170
8202 9139 9364
5th Prize Rs.100/-
1274 2453 2475 3457 3997 4190 6334
9002 9095 9809
6th Prize Rs.50/-
0034 1829 4686 5968 6756 7731 8698
0108 2154 4718 5978 6841 7762 8862
0163 2191 4743 6000 6849 7832 9069
0481 2221 4778 6119 6899 7883 9099
0656 2275 4814 6125 6956 8016 9100
0687 2634 4826 6162 6963 8048 9187
0731 2909 4878 6257 6982 8195 9385
0853 3064 5010 6525 7391 8254 9579
1134 3324 5328 6607 7414 8258 9860
1166 3328 5344 6639 7461 8360 9988
1189 3468 5370 6646 7475 8370
1427 3631 5485 6676 7546 8482
1660 4344 5580 6690 7561 8584
1672 4497 5819 6697 7563 8643
1813 4522 5939 6723 7673 8650

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 257385
2nd Prize Rs.7000/- 34008
3rd Prize Rs.3500/-
01509 01785 04040 14260 16311
24275 51209 69383 82234 98086
4th Prize Rs.200/-
2873 4104 5149 5512 7413 7847 7858
9211 9599 9677
5th Prize Rs.100/-
0282 2422 2745 3316 4106 4269 6185
7828 8203 8730
6th Prize Rs.50/-
0093 1130 2925 4321 5925 7581 9412
0216 1296 3133 4615 5989 7921 9431
0239 1353 3138 4630 6256 8078 9493
0321 1448 3415 4849 6370 8194 9535
0453 1564 3447 4868 6487 8302 9675
0483 1819 3601 4880 6522 8395 9729
0522 1848 3675 4971 6546 8439 9742
0574 1860 3687 4987 6570 8534 9743
0642 1933 3709 5004 6607 8550 9817
0658 2092 3729 5426 6710 8953 9883
0758 2117 3869 5563 6823 9014
0777 2177 3978 5637 6904 9029
0882 2205 3987 5843 7152 9055
1029 2660 4107 5869 7264 9269
1122 2904 4176 5904 7265 9329

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 23293
3rd Prize Rs.3500/-
00296 00453 08535 32591 32992
43772 49804 53327 81453 86593
4th Prize Rs.200/-
0574 1064 2516 4897 5418 6837 8113
8273 8293 8546
5th Prize Rs.100/-
5109 6718 7145 7391 7549 7665 8438
9082 9496 9979
6th Prize Rs.50/-
0004 1546 2726 4165 5453 7249 8914
0070 1630 2796 4199 5551 7384 9336
0083 1783 2840 4338 5626 7594 9387
0134 1887 3137 4343 5738 7740 9409
0255 1916 3264 4349 5742 7764 9415
0287 2017 3299 4350 5877 7838 9588
0447 2037 3311 4425 6136 8169 9697
0553 2051 3377 4567 6266 8256 9768
0720 2076 3540 4877 6304 8268 9771
0752 2118 3702 5036 6485 8352 9982
0962 2241 3971 5178 6607 8415
1208 2320 3974 5328 6752 8525
1211 2628 4060 5367 6807 8610
1409 2636 4071 5424 6851 8780
1456 2715 4155 5439 7045 8909

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 196252
2nd Prize Rs.7000/- 35227
3rd Prize Rs.3500/-
00286 02207 05841 09672 46294
47367 63344 71021 85727 88997
4th Prize Rs.200/-
0628 1360 3674 4340 5167 6936 7330
7546 8528 8754
5th Prize Rs.100/-
0085 1180 2617 3036 3727 5304 6445
7001 7396 8793
6th Prize Rs.50/-
0265 1065 2948 4722 6259 8062 9506
0307 1204 3081 4953 6408 8281 9571
0327 1387 3261 4996 6430 8295 9678
0339 1446 3271 5080 6464 8309 9723
0343 1561 3438 5407 6552 8368 9741
0440 1911 3512 5504 6758 8369 9783
0450 1983 3604 5524 6814 8471 9874
0489 1996 3813 5598 7064 8571 9892
0497 2143 4041 5608 7134 8683 9894
0604 2182 4075 5677 7237 8739 9922
0873 2277 4112 5731 7388 8870
0905 2455 4468 5911 7590 8926
0926 2460 4538 5949 7617 9089
0934 2586 4573 6079 7707 9138
0999 2620 4628 6200 7952 9357

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 836125
2nd Prize Rs.7000/- 64507
3rd Prize Rs.3500/-
05068 09076 45302 54199 56667
58583 61430 64873 89312 95474
4th Prize Rs.200/-
0984 2199 3835 4303 4788 4804 5097
8965 9015 9143
5th Prize Rs.100/-
0079 0266 0344 0350 0924 2009 2925
2944 6288 6886
6th Prize Rs.50/-
0002 1415 2521 4135 6209 7289 8821
0077 1509 2559 4440 6458 7315 9016
0098 1512 2789 4458 6602 7357 9093
0264 1513 2805 4467 6691 7370 9096
0295 1628 2864 4526 6701 7406 9176
0409 1634 2926 4549 6709 7474 9253
0450 1735 3122 4735 6726 7565 9339
0574 1784 3123 5032 6764 7790 9342
0605 1794 3259 5255 6771 7817 9464
0771 1943 3462 5263 6876 8000 9515
0822 2014 3500 5525 7006 8139
1102 2047 3829 5741 7059 8149
1110 2215 3842 5746 7062 8406
1236 2320 3864 5887 7096 8425
1392 2412 4072 6094 7170 8612

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 853248
2nd Prize Rs.7000/- 43841
3rd Prize Rs.3500/-
01096 19923 25288 25726 39182
52296 56256 71859 78811 93180
4th Prize Rs.200/-
0367 1915 3090 3228 3432 4298 5391
6082 6812 8371
5th Prize Rs.100/-
0022 0694 1486 2890 3240 4030 5363
7001 8071 9884
6th Prize Rs.50/-
0181 1407 3224 4253 5476 7397 8770
0198 2097 3307 4668 5512 7551 9410
0207 2153 3363 4721 5518 7620 9473
0391 2275 3605 4855 5683 7798 9563
0468 2301 3618 4872 5696 7804 9622
0610 2400 3708 4905 6012 8006 9680
0619 2514 3717 4910 6329 8033 9790
0636 2582 3738 5053 6380 8130 9874
0676 2640 3786 5066 6425 8435 9879
0713 2885 3794 5077 6628 8449 9964
0943 2939 3825 5213 6793 8458
1023 2977 4015 5295 6814 8486
1184 3018 4029 5330 7073 8644
1249 3022 4051 5439 7142 8698
1299 3098 4102 5442 7242 8701

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 436745
2nd Prize Rs.7000/- 71828
3rd Prize Rs.3500/-
14321 25203 36248 47422 47929
58672 69740 71344 82688 93307
4th Prize Rs.200/-
0470 1509 1527 2863 2874 4481 5133
7267 7360 8935
5th Prize Rs.100/-
0198 1462 1735 2153 4348 5125 5256
5479 6819 9303
6th Prize Rs.50/-
0033 1008 1871 3265 4801 6506 8452
0055 1211 2097 3285 4848 6509 8463
0069 1246 2417 3358 5192 6635 8872
0223 1285 2496 3390 5313 6821 8987
0332 1300 2505 3511 5384 6842 9101
0362 1364 2574 3548 5512 6912 9496
0378 1433 2835 3621 5554 6976 9600
0410 1501 2850 3852 5641 6982 9682
0501 1580 2921 4258 5684 7058 9784
0652 1607 2965 4269 5953 7383 9799
0654 1627 2982 4374 5983 7783
0721 1674 3025 4413 6143 7871
0832 1753 3066 4475 6158 8215
0909 1769 3132 4638 6179 8279
0996 1867 3192 4723 6266 8384

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 513328
2nd Prize Rs.7000/- 24989
3rd Prize Rs.3500/-
13922 24149 35846 46504 57151
57931 68495 79799 81423 92956
4th Prize Rs.200/-
1059 1591 2648 3221 3925 5199 6044
7680 8317 9660
5th Prize Rs.100/-
0897 1479 2575 4537 5017 7203 7446
8714 9170 9233
6th Prize Rs.50/-
0099 2000 3092 4241 5863 7723 9209
0130 2030 3128 4356 5893 7766 9235
0820 2036 3289 4358 5944 7962 9296
0823 2041 3292 4588 5975 8098 9367
0876 2067 3371 4597 6032 8432 9435
1095 2125 3454 4965 6103 8459 9575
1099 2153 3462 5034 6206 8493 9584
1167 2155 3515 5048 6279 8578 9753
1263 2537 3659 5089 6586 8751 9782
1265 2715 3846 5170 6752 8783 9875
1445 2899 3869 5466 6952 8879
1541 2949 3903 5517 6977 9080
1696 2994 3948 5695 7007 9104
1723 3027 4063 5737 7429 9107
1858 3050 4238 5853 7667 9111

## దేశవ్యాప్తంగా తెలంగాణ సోనాకు డిమాండ్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలో పండుతున్న వరి ధాన్యం సోనా రకానికి దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా రకం బియ్యం తక్కువ కాలంలోనే రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రతో సహా వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రకం బియ్యం అన్నం తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో వివిధ మార్కెట్లలో సోనా రకానికి రోజు రోజుకూ ఆదరణ లభిస్తుండటంతో వినియోగదారులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ సోనా-ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం బియ్యం మార్కెటింగ్ చేసేందుకు పలు సంస్థల ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ సోనా రకాననఇన మార్కెటింగ్ చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన ఒక రైస్ ఇండస్ట్రీ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందం రెండేళ్లపాటు కొనసాగనుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.



## ఆల్ ఇండియా జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023లో రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అత్యుత్తమ ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** రెసోనెన్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్స్‌డ్ 2023లో చరిత్ర సృష్టించడంతో పాటు అపూర్వ ప్రదర్శన కనబరిచారు. రెసోనెన్స్ అనేది ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఈఈటి, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందినప్రీమియర్ సంస్థ. రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్ల డైరక్టర్ పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ ఈ జాతీయ ర్యాంక్‌ల పట్ల తాము సంతోషంగా ఉన్నామన్నారు. హైదరాబాద్ కేంద్రం నుంచి కూడా మేము చిన్న సహకారం అందిస్తున్నాం. ఈ సందర్భంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులందరికి అభినందనలు తెలిపారు. గత 21 సంవత్సరాలుగా రెసోనెన్స్ ఈ ప్రత్యేక కోచింగ్ అందిస్తుందని, దేశ వ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకులను ఉత్పత్తి చేసిన చరిత్ర మాకు ఉంది. గత ఐదేళ్లలో తెలుగు విద్యార్థులతో రెసోనెన్స్ పనిచేస్తూ ఉత్తమ ర్యాంకులను ఉత్పత్తి చేస్తుంది. ఇవి స్థిరంగా ఫలితాలను అందిస్తున్నాయి. తాజాగా 2023 ఫలితాలను పరిశీలిస్తే ఈ సంవత్సరం ఐఐటిలకు వెళ్లాలని భావిస్తున్న 1500 మంది విద్యార్థులలో తెలంగాణ విద్యార్థులు కూడా సహకరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దాదాపు 190 మంది విద్యార్థులు రెసోనెన్స్ విద్యార్థులు ఉన్నారు.

జెఈఈ అడ్వాన్స్‌డ్ 2023 ఫలితాలను పరిశీలిస్తే ఓపెన్ కేటగిరిలో 100లోపు ర్యాంకులు సాధించిన వారిలో 15 మంది రెసోనెన్స్ విద్యార్థులు ఉన్నారు. బిక్కన అభినవ్ చౌదరి-7, ప్రతాప్‌సింగ్-22, మయాంక్ సోని-26, తనిష్క ఎమ్ మంథానే -29, క్రితిన్ గుప్తా-32, నామన్ గోయల్ -22, ఎస్ఎన్ సుమేద్-27, కౌశల్ విజయవర్గీయా-44, భవ్య బన్సల్-54, రిదం జైన్-61, దీపెన్ సోజిత్ర-63, క్రియన్ రాజేష్-66, క్రిష్ గుప్తా-69, అపూర్వాసమోటా-92, మొహమ్మద్ సహిలక్తర్-99లు ఉన్నారు. రెసోనెన్స్ ర్యాంక్ బూస్టర్ కోర్సు విద్యార్థి అయిన హైదరాబాద్‌కు చెందిన బిక్కన అభినవ్ చౌదరి ఆలిండియా 7వ ర్యాంకు సాధించారు. రెగ్యులర్ క్లాస్ రూపుకుచెందిన సిద్ధార్థరెడ్డి పిడబ్ల్యుడి కేటగిరిలో 17వ ర్యాంకు సాధించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తమ సెంటర్‌ల నుంచి 190 మంది విద్యార్థులు గత సంవత్సరం కటాఫ్ ప్రకారం ఐఐటి సీట్లు పొందవచ్చని భావిస్తున్నారన్నారు.

## మహబూబాబాద్ తహశీల్దార్‌పై దాడి

### ఇద్దరిపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ :** మహబూబాబాద్ తహశీల్దాం ఇమ్మానీయల్‌పై ఇద్దరు వ్యక్తులు దాడిచేసి గాయపర్చిన సంఘటన అదివారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ పరిదిలోని సలార్‌తండా సమీపంలో ఉన్న 255 సర్వేనెంబరుకు చెందిన ప్రభుత్వ భూమిని కోర్టు భవనాలకు 9ఎకరాలను కెటాయించారు. సర్వేకూడా పూర్తిఅయ్యింది అయితే ఈ స్థలం కోర్టుకు అనుకూలంగా ఉంటుందా ఉండదా అనేదానిపై పరిశీలనకు హైకోర్టుజడ్జి జిల్లాజడ్జికలిసి పరిశీలించడాని వచ్చారు. అయితే జడ్జిలు స్థలంను చూడటాకిరాకముందే ముందుగా మహబూబాబాద్ తహాశీల్దార్ సర్వేయర్ ఈ భూమిని మరోసారి చూడటానికి ఉదయం 11గంటల సమయంలో వెళ్లగా సర్వేకు రావద్దని సలార్‌తండాకు చెందిన గుగులోత్ నవీన్ డప్పు ప్రవీన్‌లు తహాశీల్దార్‌తో ఘర్షణపడి రాళ్లువిసిరి అటుపై దాడిచేసి కొట్టారు. 255సర్వేనెంబరు భూమి సాగులో లేదు చెట్లతో అడివిగానే ఉంది ఏమైనా అభ్యంతరం ఉంటే పై అదికారులకుచెప్పుకోవాలని చెప్పినా వినకుండా తహాశీల్దార్‌పై దాడి చేశారని తెలిపారు. దాడికి గురైన తహాశీల్దార్ ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరిపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తహాశీల్దార్

**కోర్టు భవనాల స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు జడ్జి**

255 సర్వేనెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని కోర్టుభవనాలకోసం 9ఎకరాలను కెటాయించగా ఈ స్థలంను హైకోర్టు జడ్జి, జిల్లా జడ్జిలు అదివారం 12గంటల సమయంలో ఆభూమిని పరిశీలించారు. ఇదే స్థలంను ముందస్తుగా పరిశీలనకోసం వెళ్లిన తహాశీల్దార్‌పై దాడి జరిగింది.

# కోరమాండల్ డ్రైవర్ ఆచూకీ కోసం కుటుంబసభ్యుల ఆరాటం

### డిశ్చార్జి చేశామని అధికారుల ప్రకటన

### బహనాగ రైలు దుర్ఘటన

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైలు దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ (లోకో పైలట్) గుణనిధి మహంతి ఆచూకీ కోసం ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల రెండో తేదీ రాత్రి జరిగిన బహనాగ దుర్ఘటనలో 291 మంది చనిపోవడం తెలిసిందే. హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ బహనాగా వద్ద ఆకస్మికంగా లూప్‌లైన్‌లోకి వెళ్లి అక్కడ ఐరన్ ఓర్‌తో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం వల్ల ఈ ఘోర ప్రమాదం జరగడం విదితమే. ఈ దుర్ఘటనలో 291 మంది మరణించగా 1200 మందికి పైగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్ గుణనిధి మహంతి కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే భువనేశ్వర్‌లోని రైల్వే ఆసుపత్రిలో చేర్పించారు. ఈ దుర్ఘటనలో మహంతి తప్పిదం లేదని రైల్వే సేఫ్టీ విభాగం అధికారులు ఇప్పటికే ప్రకటించారు. బహనాగా స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు సిగ్నలింగ్‌ను టాంపరింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, దీని వెనుక కుట్ర వుండివుండే అవకాశాలున్నాయని కూడా అధికారులు ప్రకటించారు. ఈ ఘటన జరిగి రెండు వారాలు గడిచినా మహంతి ఆచూకీ గురించి రైల్వే అధికారులు స్పష్టత ఇవ్వక పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. మహంతిని కలిసేందుకు ఆయన కుటుంబ స భ్యులకు రైల్వే అధికారులు ఇప్పటి వరకు అనుమతించ లేదు. దీనిపై మహంతి తండ్రి విష్ణు చరణ్ మహంతి ఆదివారం భువనేశ్వర్‌లో యమీడియాతో మాట్లాడుతూ బహనాగా రైలు దుర్ఘటనకు తన కుమారుడే కారణమని తమ గ్రామస్థులు అంటున్నారని, ఇందులో తన కుమారుడి ప్రమేయం లేదని రైల్వే అధికారులు చెబుతున్నా ఎవరూ నమ్మడం లేదని వాపోయారు. తన కుమారుడు 27 ఏళ్లుగా రైళ్లను నడుపుతున్నాడని, ఇప్పటి వరకు ఎక్కడా చిన్నపాటి ప్రమాదం కూడా చేయలేదని ఆయన తెలిపారు. తన కుమారుడు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరి 15 రోజులు గడిచినా ఇప్పటి వరకు తనతో సహా కుటుంబ సభ్యులను కలిసేందుకు అధికారులు అనుమతించడం లేదని, ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై పొంతన లేని సమాధనాలు చెబుతున్నారని ఆయన ఆవేదన చెందారు. దీనిపై మహంతి సోదరుడు ర ంజిత్ మహంతి మట్లాడుతూ ప్రమాదం జరిగిన మరుసటి రోజే తనతో సహా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లగా తీవ్ర గాయాలతో ఐసియులో వున్నందున కలవడం కుదరదని అధికారులు తెలిపారని అన్నారు. ఇప్పటి వరకు తన సోదరుడిని కలిసేందుకు రైల్వే అధికారులు అవకాశం ఇవ్వడం లేదని ఆయన వాపోయారు. తన సోద రుడు ఎక్కడ వున్నాడు...? ఎలా వున్నాడు...? ఆయన ఆరోగ్యం ఎలా వుంది..? అనే దానిపై ఎవరూ మాట్లాడం లేదని రంజిత్ మహంతి ఆగ్రహం చెందారు. ఒక వేళ రైలు ప్రమాదంపై తన సోదరుడిని అధికారులు రహస్యంగా విచారణ చేస్తుంటే ఆ వివరాలు తమకు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై రైల్వే వైద్య అధికారులు మీడియాతో మాట్లాడుతూ గుణనిధి మహంతిని నాలుగు రోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశామని తెలిపారు. దీనిపై తమ వద్ద ఇంతకు మి ంచి ఎలాంటి సమాచారం లేదని ఆయన తెలిపారు. వైద్యాధికారులు చెబుతున్న మాటలు నమ్మశక్యంగా లేవని మహంతి తండ్రి విష్ణు చరణ్ మహంతి తెలిపారు. తన కుమారుడిని డిశ్చార్జి చేస్తే ఎక్కడికి పంపారని, ఇప్పటి వరకు ఇంటికి రాలేదని ఆయన వెల్లడించారు. తన కుమారుడి ఆచూకీ తెలపాలని విష్ణుచరణ్ మహంతి రైల్వే అధికారులను వేడుకున్నారు.

## ఆశయాలు ఆచరణలో పెట్టినప్పుడే సార్థకత

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- మంచుఫలకంపై కూచిపూడి నృత్యప్రదర్శనతో 8 ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్న బొమ్మకంటి సౌమ్య

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 18, ప్రభాతవార్త :** చాలామంది ఆశయాలను వల్లిస్తారు, పాటించాలనుకుంటారు... కానీ ఆశయాన్ని ఆచరణలోపెట్టి సిద్ధి కలిగిన నాడే నిజమైన సాఫల్యం, సార్థకత ఉంటుందని, ఎందుకంటే మేఘానికి విలువ ఘర్జించినప్పుడుకాదు వర్షించినప్పుడేనని, మానవజన్మకు సార్థక్యం ఆదర్శాలు వల్లించినప్పుడుకాదు వాటిని ఆచరణ సాధ్యం చేసినప్పుడేనని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి స్పష్టం చేశారు. సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ దంపతుల కుమార్తె సౌమ్య వృత్తిరీత్యా డాక్టరైనా తన తల్లిని చూసి గురువు వద్ద ధ్యానాన్ని స్వీకరించడం అభినందనీయమని, ఎవరైతే ధ్యానాన్ని స్వీకరిస్తారో వారు తప్పకుండా విజయాన్ని అందుకుంటారని, ధ్యానంతో ఆరోగ్యం, స్థయిర్యం, ధైర్యం, ఏకాగ్రత వస్తుందనడానికి ఉదాహరణ సౌమ్య అని, ఆమె గొప్ప ఆశయంతో ఈరోజు అష్టలక్ష్మి అంశంతో 8 శ్లోకాలతో 8 అష్టహారతులతో 8 ప్రాపర్టీలను ఉపయోగించి 8 నిముషాలపాటు 80కిలోల బరువున్న మంచు ఫలకంపై నేత్రపర్వంగా కూచిపూడి నృత్యం ప్రదర్శించి విచ్చేసిన అశేష సంగీత, కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులకు కనువిందు మంత్రముగ్ధలనుచేసి అరుదైన, ప్రతిష్టాత్మక 8 ప్రపంచ రికార్డులలో చోటుదక్కించుకొని ఆయా రికార్డులను కైవసం చేసుకోవడం ఆశయసిద్ధి పొందడమేనని, ఈరోజు ఇన్ని రికార్డులు సాధించడానికి అదేకారణమని రమణాచారి అభిప్రాయపడుతూ డా. సౌమ్యకు శుభాభినందనలు, శుభాశీస్సులు అందజేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో స్పందన నృత్యకేళి, స్పందన చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టరు సౌమ్య అరుదైన, ఎనిమిది ప్రతిష్టాత్మక ప్రపంచ రికార్డులలో చోటుదక్కించుకొని ఆయా రికార్డులను కైవసం చేసుకున్న కార్యక్రమానికి సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, గౌరవ అతిథులు నాట్యగురువు నామని రవికుమార్, సంజీవరెడ్డి, నామాని, ప్రణీత, విజయేంద్ర, ధనలక్ష్మి, ప్రబోద్, సుస్మితరెడ్డి, డా. కె.శ్రీకాంత్‌గౌడ్, భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావు, ప్రపంచ రికార్డుల సమన్వకర్తలు శారద, దీపిక తదితరులతో కలిసి ప్రముఖ నృత్యకారిణి డా. బొమ్మకంటి సౌమ్యను ఘనంగా సత్కరించి భారత్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తదితర ఎనిమిది ప్రతిష్టాత్మక ప్రపంచ రికార్డుల నమోదు ధృవపత్రాలను అందజేసి అభినందించారు.





డాక్టర్ సౌమ్యకు 8 ప్రపంచ రికార్డులను అందజేస్తున్న డా. కె.వి.రమణాచారి, దైవజ్ఞశర్మ, లయన్ కె.వి.రమణారావు తదితరులు

## రైతులకు నాల్గో వారంలో పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో ఈ నెల నాల్గవ వారంలో జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14 వ విడత నిధులతో పాటు, 13 వ విడత సొమ్మును వారికి జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## హారితోత్సవంలో పాల్గొనండి.. పెద్దఎత్తున మొక్కలు నాటండి

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మానసపుత్రిక హరితహారం కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో మంచి ఫలితాలు ఇస్తుందని అటవీ,పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించే హరితోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పుడమి పులకించేలా ప్రకృతి పరవశించేలా పెద్ద ఎత్తునమొక్కలను నాటాల న్నారు. అదేవిధంగా అటవీశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పచ్చదనం పెరగడానికి చేసిన కృషి, వాటి ఫలితాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో అడవుల పరిరక్షణకు విశేష కృషి చేసిన అటవీ అధికారులు, సిబ్బందిని సన్మానించి అవార్డులు అందజేస్తామన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించే హరితోత్సవ కార్యక్రమంలో సిఎం కెసిఆర్ పాల్గొంటారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు అర్బన్ ఫారెస్టులో సిఎం కెసిఆర్ మొక్కలు నాటనున్నట్లు వెల్లడించారు.

## ఫ్లోరోసిస్ గ్రామాలకు మిషన్ భగీరథతో ఊపిరి

### మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్‌రెడ్డి

**మర్రిగూడ, జూన్ 18, ప్రభాతవార్త :** ఫ్లోరోసిస్‌తో ఊర్లకు ఊర్లు వల్లకాడుగా మారాయి. గ్రామాల్లో ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులతో జీవచ్ఛవాలుగా ఉన్న ఫ్లోరోసిస్ గ్రామాలకు మిషన్ భగీరథతో ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్రంలో ఫ్లోరోసిస్ సమస్యను పరిష్కరించడంలో సీఎం కెసిఆర్ చేసిన కృషి దేశంలోనే ఖ్యాతిగడించిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాంపల్లి మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ కార్యాలయంలో దీన్‌దయాళ్‌రావు అధ్యక్షతన నాంపల్లి, మర్రిగూడ మండలాల మంచి నీళ్ల పండగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మర్రిగూడ మండలంలోని భట్లపల్లి, వట్టిపల్లి, వెంకేపల్లి, నారాయణపురం మండలంలోని వాయిల్లపల్లి గ్రామాలల్లోని ప్రజలకు దంతాలపై గారలు వచ్చి నానా ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను గుర్తు చేశారు.

2014 అనంతరం ఫ్లోరోసిస్ భాదితులను దృష్టిలో పెట్టుకుని భాదితులకు బాసటగా నిలిచిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి గెలిపించుకోవడం కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ ఏర్పడిన అనతరం రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, ఎరువులు, విత్తనాలు, కెసిఆర్ కిట్స్, రెసిడెన్షియల్ విద్య, ఆసరా పెన్షన్లు సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కెసిఆర్‌దేనని ఆయన కొనియాడారు. ఫ్లోరోసిస్ నిర్మూలనకు కెసిఆర్ కంకణబద్ధుడిగా కృషి చేసిన మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించిన కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ మాట్లాడుతూ చూడు చూడు నల్లగొండ గుండె నిండా ఫ్లోరైడ్ బండను తరిమికొట్టిన ఘనత సీఎం కెసిఆర్‌దేనని ఆయన అన్నారు. మంచి నీళ్ల పండుగ నాంపల్లి మండలం స్వామివారి లింగోటం మిషన్ భగీరథ గ్రిడ్ కార్యాలయంలో జరుపుకోవడం మునుగోడు నియోజకవర్గ ప్రజలకే కాకుండా నల్లగొండ జిల్లా ప్రజలకు ఎంతో ఆనందదాయకమన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట

## రాష్ట్రంలో 3 వేలకుపైగా విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే రెండేళ్లలో రాష్ట్ర పునరు త్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో) ఆధ్వర్యంలో 3 వేల విద్యుత్ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు కానున్నాయి. ఇప్పటి వరకూ ఎక్కువగా హైదరాబాద్‌లోనే విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వీటిని ఏర్పాటు చేసేందుకు రోడ్ మ్యాప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కేవలం హైదరాబాద్‌లోనే దాదాపు 500 చార్జింగ్ కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. అయితే హైదరాబాద్‌లో విద్యుత్ వాహనాలు పెరుగుతుండటంతో అందుకు అనుగుణంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతీ మారుమూల ప్రాంతాల్లోనూ చార్జింగ్ కేంద్రలకు వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోంది.

## సిసిఎస్‌కు రూ.1,049 కోట్లు చెల్లించండి

### ఆర్టీసి చైర్మన్ గోవర్ధన్‌కు సొసైటీ మేనేజింగ్ కమిటీ లేఖ

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త :** ఆర్టీసీ ఉద్యోగులకు చెందిన క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ (సీసీఎస్)కు చెల్లించాల్సిన 1,049 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ఆ సంస్థ చైర్మన్ బి గోవర్ధన్‌కు సొసైటీ మేనేజింగ్ కమిటీ లేఖ రాసింది. గత నాలుగేళ్లుగా ఆర్టీసీ యాజమాన్యం సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి వేతనం నుండి 7 శాతం సొమ్మును క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ నిమిత్తం కటింగ్ చేస్తోందని, అయితే వాటిని సొంతానికి వినియోగించుకుంటోందని అన్నారు. ఈ మొత్తాన్ని సీసీఎస్‌కు చెల్లించకపోవడంతో అసలు, వడ్డీ కలిపి 1,049 కోట్ల రూపాయలకు చేరుకుందని సొసైటీ మేనేజింగ్ కమిటీకి చెందిన ఇరువురు నేతలు లేఖలో పేర్కొన్నారు. ఈ బకాయిలను చెల్లించకపోవడంతో గత రెండేళ్లుగా ఉద్యోగులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. ఈవిధంగా రుణాలకు సంబంధంచి ఉద్యోగులు పిల్లల వివాహాలు, చదువురు, హాస్పిటల్ ఖర్చులు, గృహ నిర్మాణం తదితర వాటికి వివిధ రుణాల కోసం చేసుకున్న దాదాపు ఏడు వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయయని చెప్పారు. ఈ బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్‌కు సీసీఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రిటైర్డు ఎంపిడిఒ రామకృష్ణయ్య కిడ్నాప్.. హత్య

### మూడురోజుల అనంతరం వీడిన మిస్టరీ

### కుటుంబసభ్యుల రాస్తారోకో..

### నిందితులపై చర్యలకు డిమాండ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రిటైర్డు ఎంపీడీవో నల్లాల రామక్రిష్ణయ్య కిడ్నాప్ అనంతరం హత్య ఉదంతం మిస్టరీ వీడింది. సంఘటనకు సంబంధించిన కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 15వ తేదీన రామక్రిష్ణయ్యను బచ్చన్నపేట మండలం పోచన్నపేట శివారులో కొంతమంది కిడ్నాప్ చేశారు. అదేరోజు కుటుంబ సభ్యులు పలువురు అనుమానితులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. కిడ్నాపర్లు మండలకేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు కారులో రామక్రిష్ణయ్యను రహస్యప్రాంతానికి తరలించారని తెలిపారు. ఈ క్రమంలో రామక్రిష్ణయ్య సెల్‌ఫోన్ దారిలో పడిపోవడంతో పోలీసులు సిగ్నల్స్ ఆధారంగా ఫోన్ సిగ్నల్‌ను ట్రాక్ చేసిన పోలీసులు ఓ రైతువద్ద ఉన్నట్లు గుర్తించి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇదే సమయంలో రామక్రిష్ణయ్యను కిడ్నాప్ చేసిన కారును కూడా గుర్తించడంతో నిందితులను సులువుగా పట్టుకోగలిగారు. విచారణలో బీఆర్ఎస్‌పార్టీకి చెందిన జడ్పీచైర్‌పర్సన్ భర్తతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో కిడ్నాప్‌కు గురైన తరువాత రిటైర్డ్ ఎంపీడీవో మూడవ రోజు ఈనెల 17వ తేదీ సాయంత్రం హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించుకున్నట్లు తెలిపారు.

జనగామ మండలం చంపక్‌హిల్స్ క్రషర్ మిషన్ ఏరియాలోని బండరాళ్ల మధ్య నీటి గుంతలో మృతదేహం ఉన్నట్లు నిర్ధారించుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. రిటైర్డు ఎంపీడీవో రామక్రిష్ణయ్యను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కుటుంబ సభ్యులు, బంధువులు, బచ్చన్నపేట మండలకేంద్రంలో మూడుగంటలపాటు రాస్తారోకోచేశారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఏసీపీ, సీఐలు అక్కడికి చేరుకుని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. మృతుడి కుటుంబ సభ్యుల డిమాండ్ మేరకు పోలీసులు వారిచే ఫిర్యాదు తీసుకున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు రాస్తారోకో విరమించారు.

**నిందితులపై చర్యలు తప్పవు: డిసిపి**

ఈనెల 15న రామక్రిష్ణయ్య కిడ్నాప్‌కు గురికాగా మృతదేహాన్ని చంపక్‌హిల్స్‌లో గుర్తించడం జరిగిందన్నారు. హత్యకేసులో ప్రమేయం ఉన్న ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## బిసిలను పార్టీలు విస్మరిస్తే వారికి ఇవే చివరి ఎన్నికలు: జాజుల

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 18, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యత నివ్వాలని, రాజకీయ పార్టీలు జనాబా ప్రకారం సీట్లను కేటాయించ కుంటే వారికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయని బిసి సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం హబ్సిగూడలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో బిసి ప్లీనరీ ఏర్పాటుపై సన్నాహక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్లీనరీ సమావేశంలో బిసిల రాజకీయ దిశ...దశపై చర్చించనున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అధిక జనాబా ఉన్న బీసీల ఓట్ల కోసం బిసి డిక్లరేషన్ పేరుతో మరో సారి బిసిలను మోసం చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. బిసిల జనాభా ప్రకారం రాజకీయ ప్రాదాన్యత కల్పించకుండా, బిసి అభ్యర్థిని సీఎంగా ప్రకటించకుండా చేసే డిక్లరేషన్‌ను బిసిలు నమ్మి మోసపోవడానికి సిద్ధంగాలేరన్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు బిసిల పట్ల చిత్త శుద్ధి ఉంటే రానున్న ఎన్నికల్లో బిసిలకు 60 శాతం సీట్లు ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, బిసి ఎజెండాగా ఈ ఎన్నికలకు వెళ్లితేనే తిరిగి అధికారంలోకి వస్తాయన్నారు. ఈ విషయాన్ని అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేంద్రంలో ఉన్న బిజేపి గుర్తించాలని పేర్కొన్నారు. బిసిలందరు పార్టీలకు అతీతంగా తాము ఏర్పాటు చేయనున్న ప్లీనరికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇతర నేతలు

# పదేళ్లకు చేరుకున్న హరిత ప్రగతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రధాన్యతా పథకాల్లో తెలంగాణకు హరితహారం ఒకటి. వారసులకు,రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది. ఇలా లోచించటంతో పాటు, ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి,సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని సిఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర మంతటా పచ్చదనం వెల్లివిరియాలంటే తెలంగాణకు హరితహారం నిరంతర ప్రక్రియలా కొనసాగాలి. మొక్కలు నాటడం,వాటి సంరక్షణ జీవన విధానంలో భాగం కావాలి. 2015-23 వరకు హరితహారం ఫలితాలు ఇలా ఉన్నాయి, ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 14,864 నర్సరీల ఏర్పాటు. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల వ్యయం అయింది. 19,472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు చేశారు. 2011 బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారరు. రాష్ట్రం అంతటా 1,00,691 కిలో మీటర్ల మేర రహదారి వనాలు ఏర్పాటు చేశారు. పర్యావరణ అవగాహన కోసం స్కూలు పిల్లలకు విస్తృతంగా' వనదర్శిని' కార్యక్రమం అటవీశాఖ చేపట్టింది. అటవీ పునరద్దురణ ద్వారా సాధించిన విజయాలు ఇలా ఉన్నాయి. 13.44 లక్షల ఎకరాల అటవీ పునరుద్దరణ, 2,03 లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేశాము. 10,886 కి.మీ. మేర అటవీ ప్రాంతాల చుట్టూ కందకాల తవ్వకం. అగ్ని ప్రమాదాల నివారణ కోసం 21,452 కి.మీ. మేర ఫైర్‌లైన్ల ఏర్పాటు చేశారు. నేల,తేమ పరిరక్షణ కోసం అడవుల్లో పెద్ద ఎత్తున నీటి యాజమాన్య పద్ధతుల అమలు. చెక్‌డ్యాములు, ఇంకుడు చెరువులు, కుంటలు నిర్మాణం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు సమీపంలో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులు, దాదాపు 75,740 ఎకరాల్లో ఈ పార్కులు ఏర్పాటు చేశారు. 164 హరిత వనాల్లో వందశాతం పచ్చదనం సాధించేందుకు 1.71 లక్షల ఎకరాల్లో 1.06 కోట్ల మొక్కలు నాటారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం హరితహారం వల్ల గ్రేటర్ పరిధిలో గత పదేళ్లలో గ్రీన్ కవర్ భారీగా 147శాతం పెరిగింది. సుమారు ఏడుకోట్ల మొక్కలు నాటడంతో పాటు కొత్తగా 46 కాలనీ పార్కులను అభివృద్ధి చేశారు. గ్రేటర్ పరిధిలో పదిశాతం గ్రీన్ బడ్జెట్ కింద పచ్చదనం పెంపు కోసం రూ.700 కోట్ల కేటాయింపు చేశారు. హెచ్ఎండిఏ పరిధిలో సుమారు 12 కోట్ల మొక్కలు నాటారు. ఔటర్ రింగ్ రోడ్డు,ఇంటర్ ఛేంజ్‌లు, సర్వీస్ రోడ్లు,పార్కులు పచ్చదనంతో హైదరాబాద్‌కు మణిహారంగా మారాయి. హైదరాబాద్ చుట్టూ 16 అర్బన్ ఫారెస్ట్ పార్కులను హెచ్ఎండిఏ అభివృద్ధి చేసింది. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో ప్లాంటేషనన చేసే సంస్థగా ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ దేశంలోనే మొదటిసారిగా ఫారెస్ట్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్ (జర్మనీ) సర్టిఫికేషన్ పొందింది. ఎఫ్‌డిసి నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి ఎకో పార్కులుగా బొటానికల్ గార్డెన్, పాలపిట్ట సైక్లింగ్ పార్క్,ఫారెస్ట్ ట్రెక్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసింది. నీతి అయోగ్ సమీకృత అభివృద్ధి లక్ష్యాల సూచీల్లో అటవీకరణ విభాగంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. హెచ్ఎండిఏ కృషి వల్లే గ్రీన్ సిటీ ఆఫ్ వరల్డ్‌గా హైదరాబాద్ మన్ననలు అందుకుంటోంది. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ ప్రొడ్యూసర్స్,సౌత్ కొరియా ద్వారా వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్-2022 హైదరాబాద్ దక్కించుకుంది. వరల్డ్ వైడ్ ఫర్ నేచర్ దేశవ్యాప్తంగా నగరాల్లో నిర్వహించిన సిటీ నేచర్ ఛాలెంజ్ -2023లో మొదటి స్థానంలో హైదరాబాద్ నిలిచింది. అత్యధిక జీవవైవిధ్యం గల నగరంగా గుర్తింపు. పచ్చదనం పెంపులో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణను సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

# ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా బ్రిటన్‌ప్రధాని

## ఒక్కరోజు జరిపిన దాడుల్లోనే 105 మంది అరెస్టు, అక్రమ వీసాలపై బ్రిటన్ పిఎం రిషిసునాక్ ఉక్కుపాదం



**లండన్, జూన్ 18:** బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునాక్ యుకె హోంశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా మారి ఒకరోజు దాడుల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అక్రమ వలసలను కట్టడిచేసే కార్యాచరణలో మంత్రి భాగస్వామి అయ్యారు. మొత్తం 20 దేశాలకు సంబంధించి 105 మంది విదేశీయులను అరెస్టుచేసారు. 43 ఏళ్ల రిషిసునాక్ బుల్లెట్‌ఫ్రూఫ్ వెస్ట్‌తో బ్రెంట్, నార్త్ లండన్ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా ఒకరోజుమొత్తం వారితోకలిసి పనిచేయడంతో ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పనితీరును కూడా పరిశీలించారు. ప్రభుత్వం అక్రమ వలసలను కట్టడిచేయడం ప్రధాన లక్ష్యంగా భావిస్తోంది. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అక్రమవలసలను ముందు కట్టడిచేయాలని నిర్ణయించింది. అక్రమంగా వచ్చి పనిచేయడం అనేది ఇక్కడి వారికి ద్రోహంచేసినట్లవుతున్నదని, ఉపాధికోసం ఎదురుచూస్తున్న నిజాయితీ కార్మికులకు ద్రోహంచేస్తున్నట్లవుతున్నదన్నారు. అంతేకాకుండా వీరు ఎలాంటిపన్నులు కూడా చెల్లించడంలేదని అందువల్ల వీరు అక్రమ వలస ఉద్యోగులుగానే పరిగణిస్తామని బ్రిటన్ హోంశాఖ మంత్రి స్యుయెల్లా బ్రేవర్‌మాన్ అన్నారు. చట్టబద్ధమైన అనుమతులతో దేశంలో ఉంటే పర్వాలేదని, అంతేకాని దేశంలో క్రిమినల్ గ్యాంగులకు స్థానం లేదని బ్రేవర్‌మాన్ ఈసందర్భంగా చెప్పారు. ఎన్నికైన సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని, అందువల్లనే దేశవ్యాప్తంగా అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు. అక్రమ వలసలు, అక్రమంగా వస్తున్న వలసజీవుల పడవలనుసైతం అరికడతామని ఆయన పేర్కొన్నారు. మా సరిహద్దులు, చట్టాలను ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలుంటాయన్నారు. బ్లాక్‌మార్కెట్ ఉపాధి అనేది వలసజీవులకు ఆకర్షణీయంగా మారుతోందని, అంతేకాకుండా బ్రిటన్‌లోనికి అక్రమ ప్రమాదకర ప్రవేశాలకు ఊతం ఇస్తోందన్నారు. ఒక్కరోజులోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 105 మందిని అరెస్టు చేసారని, మొత్తం 159 చోట్ల నిర్వహించిన దాడుల్లో అనేకమంది వీసాల్లేకుండానే పనులుచేస్తున్నట్లు తేలింది. అరెస్టుచేసినవారిలో 40 మందిని హోంశాఖ పెండింగ్‌లో ఉంచింది. వారిని యుకెనుంచి పంపించాలనే నిర్ణయించింది. మిగిలిన అనుమానితులను ఇమ్మిగ్రేషన్ బెయిల్‌పై విడుదలచేసింది. దీనితో యుకెనుంచి అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు దోహదంచేసింది. మొత్తం 20 మంది వివిధ దేశాలవారు ఎలాంటి చట్టబద్ధమైన వీసాలు లేకుండా యుకెలో ఉంటున్నారని, వీరిని ఆదేశాలు కూడా గుర్తించలేదని బ్రిటన్ హోంశాఖ వెల్లడించింది. 2023 మొదటి త్రైమాసికంలోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 1303 ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులునిర్వహించాయి. గత ఏడాదికంటే 57శాతం ఈ దాడులుసోదాలు పెరిగాయి. రిషిసునాక్ తన ప్రణాళికలను గత ఏడాది డిసెంబరునుంచి ప్రారంభించిన తర్వాత అక్రమ వలసలతో వస్తున్న పడవలను కూడా నిలిపివేసారు. గత ఏడాదికంటే ఈ అక్రమ వలసల అరెస్టులు కూడా రెట్టింపు అయినట్లు హోంశాఖ వెల్లడించింది. వీరంతా రెస్టారెంట్లు, కార్‌వాష్‌లు, నెయిల్ బార్లు, బార్బర్‌షాపుల్లో పనిచేస్తున్నట్లు తేలింది.

# తమిళనాట హీరో విజయ్ సొంతపార్టీ!


## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ?



**చెన్నై:** తమిళనాట సినిమా హీరోలు రాజకీయ పార్టీలు పెట్టడం ఇటీవలికాలంలోపెరిగిపోయింది ఇప్పటికే తమిళనాడులో కమల్‌హాసన్ పిఎన్ఎం పేరుతో ప్రత్యేక పార్టీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మరికొందరు కూడా రాజకీయ పార్టీలో ప్రముఖ స్థానాల్లో కొనసాగుతున్నారు. కోలీవుడ్ స్టార్లలో దళపతి విజయ్‌జోసెఫ్ కూడా ఒకరు. తమిళనాడులోనే కాకుండా యూత్‌లో ఆతనికి మంచి క్రేజ్ ఉంది. 60కిపైగా చిత్రాలుచేసిన ఎన్నో సూపర్‌హిట్స్ ఖాతాలో వేసుకన్న విజయ్ లక్షలదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు. సామాజిక రాజకీయ సందేశాలు ఇచ్చే సినిమాలు చేయడంలో ఆయన ముందుంటారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న నటుడిగాపేరుతెచ్చుకున్న విజయ్ రాజకీయాలపై అప్పుడప్పుడు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్పందిస్తుంటారు. తాజాగా పదోతరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు తెచ్చుకున్నవారిని చెన్నైలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలగురించి మాట్లాడారు. నేటివిద్యార్థులే రేపటి ఓటర్లు అని విద్యార్థులంతా ఇంటికి వెళ్లక డబ్బుతీసుకొకుండా ఓటువేయాలని తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. డబ్బు తీసుకుని ఓటువేసే పద్ధతి మార్చాలని పిలుపునిచ్చారు. డబ్బుతీసుకుని ఓటువేస్తే మనవేలితో మన కంటినే పొడుచుకున్నట్లవుతుందంటూ ఆయనచేసిన వ్యాఖ్యలు తమిళనాడులో చర్చనీయాంశం అయ్యాయి. రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశ్యంతోనే విజయ్ ఈ వ్యాఖ్యలు చేసారని తెలుస్తోంది. 2016లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు చూస్తున్నారు. ఇందుకోసం సొంతంగా పార్టీకూడా ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నారట. ప్రస్తుతం ఆయనచేతిలో పలు సినిమాలున్నాయి. వెంకట్‌ప్రభు దర్శకత్వంలోనే సినిమాచేసే ఆయనకు చివరిసినిమా అవుతుందని తెలుస్తోంది. ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీఇవ్వబోతున్నారని తాజా వార్తలు వస్తున్నాయి.

# మత్తులో ఉన్న యువతిని ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం

## బ్రిటన్‌లోని కార్డిఫ్‌లో భారత యువకుడిపై కేసు నమోదు



**లండన్,జూన్ 18:** పబ్‌లో మద్యం తాగి అంతగా స్పృహలోలేని మహిళపై అత్యాచారంచేసిన ప్రీత్ వికాల్ అనే భారత సంతతి విద్యార్థిని యుకె పోలీసులు అరెస్టుచేసారు. మద్యం మత్తులో స్పృహతప్పి ఉన్న బాధితురాలిని ప్రీత్ తనభుజాలపై ఎత్తుకెళుతోన్న ఒక విడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ప్రీత్ వికాల్ గత ఏడాది జూన్‌లో ఈ అకృత్యానికి పాల్పడినట్లు తేలింది. కార్డిఫ్‌లోని తన ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసాడని పోలీసులు తెలిపారు. ప్రీత్, బాధితురాలు వేరువేరు స్నేహితులతో కలిసి పబ్‌కువెళ్లారు. అక్కడే వారు ఒకరినొకరు కలుసుకున్నారు. బాధితురాలు అతిగా మద్యం సేవించింది. మత్తులో ఉంది. ఆమె క్లబ్‌నుంచి బయటకు వచ్చినపుడు వికాల్ ఎదురయ్యాడు. ఇద్దరూమాటల్లో నిమ్నగమై తమతో వచ్చిన స్నేహితులనుంచి దూరంగా వెళ్లారని అప్పుడే ప్రీత్ వికల్ ఆమెను తనభుజాలపై మోస్తున్న విడియో ఆన్‌లైన్‌లో దర్శనం ఇచ్చింది. కార్డిఫ్ రోడ్లమీదుగా తన ఫ్లాట్‌కి తీసుకెళ్లడం అందులో కనిపించింది. ఇద్దరూ నడుచుకుని వస్తుండగా మత్తులో ఉన్న ఆమెప్రీత్ వికల్‌ను ఆధారంగా చేసుకుంది. సిసిటివిఫుటేజిలో ప్రీత్ వికాల్ బాధితురాలిని తన భుజాలపై తీసుకుని సిటీ సెంటర్‌నుంచి బయటకు వస్తున్నట్లు రికార్డయిందని సౌత్‌వేల్స్ పోలీసులు చెప్పారు. మత్తులో ఉన్న యువతిపై అత్యాచారం చేయడంతోపాటు ఫోటోలు తీసి తన స్నేహితులకు పంపించాడని పోలీసులు తెలిపారు. తదనంతరం ఈ మహిళ పోలీసు అధికారులకు మొత్తం వివరాలను అందించింది. సిసిటివి ఫుటేజిల్లో ఫోటోలను పరిశీలించి వికాల్‌ను పట్టించింది. అత్యాచారం సమయంలో పూర్తిగా అచేతనంగా ఉండిపోవడంతో ప్రతిఘటించలేకపోయినట్లు ఆమె తెలిపింది. సెక్యూరిటీ కెమేరా ఫుటేజితోపాటు ఆ మహిళతో పంచుకున్న ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్ పోలీసులకు ప్రీత్ వికాల్‌ను పట్టించింది.

# అనైతిక చర్యలకు పాల్పడుతున్న విదేశీయుల అరెస్టు




**బెంగళూరు, జూన్ 18:** కర్ణాటక రాజధాని నగరంలో నగర పోలీసులు ముందు రోజురాత్రి ఆకస్మిక దాడులు సోదాలు నిర్వహించారు. అత్యంత ప్రముఖ వీధులుగా ఉన్న ఎంజిరోడ్డు, బ్రిగేడ్ రోడ్డు,చర్చిస్ట్రీట్ వంటి ప్రాంతాల్లో కొందరు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంపై ఈ సోదాలు నిర్వహించారు. సెంట్రల్ డివిజన్ పోలీసులకు వచ్చిన సమాచారంతో కొంతమంది డ్రగ్స్ విక్రయాలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. విదేశీ యులను కొందరిని అదుపులోనికి తీసుకున్నారు. అంతేకాకుండా వీరంతా రోడ్లపక్కన నుంచి కస్టమర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నట్లు తేలింది. మొత్తం 25 మంది ఆఫ్రికా దేశీయులు మహిళలు, పురుషులను అదుపులోనికి తీసుకుని వారిని నార్కొటిక్స్ పరీక్షలకు పంపించారు. సెంట్రల్ డివిజన్ డిప్యూటికమిషనర్ శ్రీనివాసగౌడ అధ్వర్యంలో డిసిపి, ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు, ఆరుగురు ఇన్స్పెక్టర్లు, పది మంది పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు, 20 మంది మహిళా సిబ్బంది, మరో 20 మంది పురుష ఉద్యోగులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఆరుగురిని ఈ సందర్భంగా అదుపులోనికి తీసుకుని వారంతా ఎన్‌డిపిఎస్ చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తేలిందన్నారు. ఒక మహిళను ఐపిసి సెక్షన్ 353 మంది బుక్‌చేసినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరి వీసా కూడా కాలం చెల్లిందని, మొత్తం 26 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరందరినీ ఎన్‌డిపిఎస్ చట్టంపరిధిలో డ్రగ్స్ తీసుకున్న నేరంపైనే అదుపులోకి తెచ్చామన్నారు. ఒకరు భారతయులు కాగా మిగిలిన వారంతా కూడా ఆఫ్రికా జాతీయులే ఉన్నట్లు శ్రీనివాసగౌడ చెప్పారు. కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసులు నమోదు చేసారు.

# పదివేల రుణం ఘర్షణలో ఇద్దరు మహిళల హత్య

**న్యూఢిల్లీ, జూన్ 18:** పదివేల రూపాయల రుణాల వసూలుకు సంబంధించి ఇద్దరు సోదరీలను కాల్చి హత్యచేసిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు వివరాలప్రకారం 15నుంచి 20 మంది సాయుధ దుండగులు ఆర్‌కెపురంలోని అంబేద్కర్‌బస్తీకి తెల్లవారుఝామున నాలుగు గంటలకు వచ్చారు. తలుపులు కొట్టి ఇటుకలు విసిరారు. ఎవ్వరూ తలుపులు తీయక పోవడంతో వారు ఆప్రాంతం వదిలివెళ్లారని భావించారు. విపరీతంగా రాల్లురువుతున్నా వారు మాత్రం ఆ ప్రాంతంలో గాలించారు. ఇంటి యజమాని లలిత్‌కోసం ఆగంతకులు కాపుకాచి ఉన్నారని, ఆతని ఇద్దరి సోదరీమణులతోకలిసి ఇంటి బయటకు వచ్చి ఆగంతకులకోసం ఆరాతీసినట్లు చెప్పారు. వీరంతా వెనువెంటనే అక్కడకు చేరి కాల్పులుజరిపారని అన్నారు. 30 ఏళ్ల పింకీ, 29 ఏళ్ల జ్యోతిలపై చాతిలోను, కడుపులోను కాల్పులుజరిపారు. సమీపంలోనే ఉన్న ఎస్‌జె ఆసుపత్రికి తరలించినా తీవ్రగాయాలు కావడంతో అప్పటికే చనిపోయిటన్లు వైద్యులు తెలిపారు. మరో బుల్లెట్ లలిత్‌మీదుగా దూసుకువెళ్లింది. అయితే తృటిలో తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉంటున్న దేవ్‌తో సొమ్ముల సందర్భంగా కొంతకాలంనుంచి ఘర్షణలు జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు. వాయవ్యఢిల్లీ పోలీస్ డిసిపి మనోజ్ కథనం ప్రకారం ఉదయం 4.40 గంటలకు ఆర్‌కెపురం పోలీస్ స్టేషన్‌నుంచి కాల్ వచ్చిందని, అంబేద్కర్‌బస్తీలో ఇద్దరు మహిళలను కాల్చివేసినట్లు తెలిపారన్నారు. ముగ్గురునిందితులు అర్జున్; మైఖేల్, దేవ్‌లు ముగ్గురునీ అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈసంఘటనతో ఢిల్లీలో శాంతిభద్రతలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందని సీఎం కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. ఢిల్లీప్రజల్లో పూర్తి అభద్రతా భావం పెరిగిపోయిందన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కాకుండా ఆప్ ప్రభుత్వంచేతిలో శాంతిభద్రతల విభాగం ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. బిజెపి నేత ఎంపి మనోజ్‌తివారి మాట్లాడుతూ ఈసంఘటనపై రాజకీయాలు తగదని ప్రజలకిచ్చిన హామీలు పూర్తిచేయలేనివారు మాట్లాడితే ప్రయోజనం ఏమిటని ఆయన అన్నారు.



# రోడ్డుప్రమాదంలో టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ మృతి



**పెన్సిల్వేనియా,జూన్ 18:** ప్రముఖ టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ కారుప్రమాదంలో చనిపోయినట్లు ఆమె తల్లి ప్రకటించింది. అమెరికాలోని పెన్సిల్వేనియా ప్రాంతంలోనే 35 ఏళ్ల టిక్‌టాక్‌స్టార్ ఈస్‌వర్త్ తన స్నేహితునితో కలిసివెళుతుండగా కారుప్రమాదం సంభవించిందని ఈప్రమాదంలో తనకుమారుడు చనిపోయినట్లు ఆతని తల్లి జానెట్ వెల్లడించారు. ఆతడితోపాటు ఒక స్నేహితుడు కూడా కారులో ఉన్నారని, మరో వాహనం వచ్చి ఢీకొనడంతో ఈప్రమాదంలోచనిపోయాడని ఆమె వివరించింది. సిందర్‌కౌంటీలోని కౌంటీలైన్‌రోడ్డు రూట్11 క్రాసింగ్ ఇంటర్‌సెక్షన్‌వద్ద ఈప్రమాదం చోటుచేసుందని ఆమె తెలిపింది. 35 ఏళ్ల కంటెంట్‌క్రియేటర్‌కు ఐదు లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు. ఆతని మరణం తర్వాత టిక్‌టాక్‌లో ఆతని పోస్టును కొనసాగించేదీలేనిదీ చెప్పలేమని ఆమె తల్లి చెప్పింది. పోలీసుల నివేదికలో కార్ల్ ప్రమాద స్థలంలోనే చనిపోయాడని, తీవ్రస్థాయి గాయాలవల్లనే చనిపోయినట్లు తెలిపారు. తమ అభిమాన టిక్‌టాక్‌స్టార్ చనిపోవడంతో ఆతనికున్న ఫాలోవర్లు అందరూ సంతాప సందేశాలతో పోస్టులు పెట్టారు. అత్యంత ఆప్తమిత్రుడిని కోల్పోయామని వారు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# కాల్‌సెంటర్ సాయంతో విదేశీయుల నిలువుదోపిడీ

## అమెరికా, ఉగాండా, కెనడా పౌరులనుంచి 20 మిలియన్ డాలర్ల వసూళ్లు

**న్యూఢిల్లీ, జూన్ 18:** కాల్‌సెంటర్‌లు ఏర్పాటు చేసుకుని వాటి సాయంతోనే అమెరికా, ఉగాండా దేశాలకు చెందిన అనేకమంది పౌరులను సుమారు 20 మిలియన్ డాలర్లవరకూ మోసం చేసిన రాకెట్‌ను పోలీసులు భగ్నంచేసారు. మొత్తం ఆరుగురు వ్యక్తులు ఈరాకెట్‌లో ఉన్నారు. ఢిల్లీ పోలీసులు ఉగాండా, కెనడాల పోలీసుల సాయంతో నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు భారతీయులు, ఉగాండా, కెనడాలనుంచి ఒక్కొక్కరుచొప్పున ఈ రాకెట్‌సభ్యులుగా ఉన్నారు. అమెరికా ఎఫ్‌బిఐ, ఇంటర్‌పోల్ సాయంతో ఈఆపరేషన్ కొనసాగించారు. గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందినవారు నలుగురున్నారు. వీరిని వట్సాల్ మెహతా, పార్థ అర్మాకర్, దీపక్ అరోరా, ప్రశాంత్‌కుమార్‌లుగా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో మెహతా ఈ రాకెట్‌కు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరిస్తున్నట్లు తేలింది. అర్మాకర్ ఉగాండా, భారత్‌లలో కాల్‌సెంటర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలర్లు అమెరికాలోని కొన్ని ఎంపికచేసిన నంబర్లకు ఫోన్‌చేసి యాంటిడ్రగ్స్ ఏజెన్సీ, డ్రగ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన అధికారులుగా ఫోజులిచ్చి వారినుంచి భారీగా సొమ్ములు గుంజినట్లు తేలింది. కొన్ని కేసుల్లో కాలర్లు కొందరికి ఫోన్‌చేసి వారి పేర్లు చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో ఉన్నాయని, తనిఖీల్లో అమెరికా మెక్సికో సరిహద్దుల్లో అభ్యంతరకరమైన చిత్రాలు లభించాయని బెదిరిస్తూ వచ్చారని, దీనితో భారీ మొత్తంజరిమానాలుగా చెల్లించాలని లేని పక్షంలో తీవ్రస్థాయి పరిస్థితులు ఎదుర్కొనాల్సి ఉంటుందని చెప్పేవారని ఢిల్లీ పోలీసులు తెలిపారు.



# పిఎస్‌యుల్లో రెండులక్షల ఉద్యోగాలు తొలగించిన మోడీ సర్కార్

## నిరుద్యోగంపై మోడీ ప్రభుత్వాన్ని దునుమాడిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోని నిరుద్యోగసమస్యతపై కేంద్రంపై తరచూ విరుచుకుపడుతున్న కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలనుంచి రెండు లక్షల ఉద్యోగాలను తొలగించడం ఏరకమైన ప్రగతి అవుతుందని ప్రశ్నించారు. ప్రగతిశీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కేవలం కొంతమంది క్యాపిటలిస్టు మిత్రుల ప్రయోజనం కోసం యువకుల ఉపాధి అంశాలపై కేంద్రం నీళ్లు చల్లుతున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలు (పిఎస్‌యులు) దేశానికి గర్వకారణమని వాటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. ప్రగతి శీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోతాయా అని అన్నారు. పిఎస్‌యులలో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉంటే 2022లో 14.6 లక్షలకు పడిపోయిందని, ఉద్యోగాలు తగ్గించడమే దేశ ప్రగతి అనుకోవాలా అని అన్నారు. బిఎస్‌ఎన్‌ఎల్‌లో 1,81,127మంది ఉద్యోగాలు కోల్పోయారని, సెయిల్‌లో 61,928, ఎంటిఎన్‌ఎల్‌లో 29,140, ఎఫ్‌సిఐలో 28,063, ఒఎన్‌జిసిలో 21,120 మంది ఉద్యోగాలు కోల్పోయారని ఒక ట్వీట్‌లో రాహుల్‌పేర్కొన్నారు. యువతకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామం టూ బిజెపి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రాహుల్ నిలదీశారు. ఉద్యోగాల కల్పనకు బదులు రెండులక్షలకుపైగా ఉద్యోగాలను తగ్గించిందన్నారు. అన్నింటికంటేముఖ్యంగా సంస్థల్లో కాంట్రాక్టు నియామకాలు రెట్టింపు అయ్యాయని, కాంట్రాక్టు ఉద్యోగులను పెంచడం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన రిజర్వేషన్ హక్కులను తుంగలో తొక్కడం కాదా అని ఆయన నిలదీశారు. ఈ కంపెనీలను ప్రైవేటీకరణచేసే కుట్రకాదా అని అన్నారు. పారిశ్రామికవేత్తల రుణాలు రద్దుచేయడం, పిఎస్‌యులనుంచి ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించేయడం ఎలాంటి అమృత్‌కాల్ అవుతుందని రాహుల్ విమర్శించారు. నిజంగానే ఇది అమృత్‌కాల్ అయితే ఉద్యోగాలు ఎందుకు మాయం అవుతున్నాయన్నారు. దేశంలో రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిందని, కొద్దిమంది పారిశ్రామిక మిత్రులకోసం లక్షలాదిమంది యువకుల ఆశలకు ప్రభుత్వం గండికొట్టిందని రాహుల్ ఆరోపించారు. పిఎస్‌యులకు ప్రభుత్వం అండగా నిలిచి అనువైన వాతావరణం కల్పించే ఆసంస్థలే ఆర్థికంగా బలపడి ఉద్యోగాలకల్పన జరుగుతున్నదన్నారు. పిఎస్‌యులంటే దేశం దేశప్రజల ఆస్తి అని వాటినిప్రోత్సహిస్తేనే దేశం ప్రగతిమార్గాన్ని పట్టినట్లు అవుతుందని రాహుల్ అన్నారు.

# ఖుష్బు,గవర్నర్‌లను దూషించిన డిఎంకె నేత బహిష్కరణ



**చెన్నై, జూన్ 18:** తమిళనాడులోని అధికార డిఎంకె పార్టీనుంచి ఒక నాయకుడిని బహిష్కరించారు. బిజెపి నాయకురాలు ఖుష్బుసుందర్, గవర్నర్ ఆర్‌ఎన్‌రవిలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై పార్టీ తీవ్రంగా స్పందించింది. గత జనవరిలో రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్‌రవికి హెచ్చరికలుచేసిన శివాజీ కృష్ణమూర్తి మళ్లీ గవర్నర్‌పైనా, ఖుష్బూసుందర్‌పైనా వ్యాఖ్యలుచేసినట్లు విడియోలు హల్‌చల్‌చేసాయి. ఆసమయంలో పార్టీ ఆతడిని సస్పెండ్‌చేసింది. ఈ సారి ఖుష్బు తనపై చేసిన వ్యాఖ్యలను సీఎం స్టాలిన్‌కు ట్యాగ్‌చేస్తూ మీకుటుంబంలో ఎవరిపైనా అయినా ఈవ్యాఖ్యలుచేస్తే మీరు సహిస్తారా అని ట్వీట్‌చేసారు. ఆతడు నన్ను అవమానించడమే కాకుండా గొప్పనాయకుడయిన మీ తండ్రి, ముఖ్యమంత్రి అయిన మిమ్మల్ని కూడా అవమానించాడని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ శివాజి కృష్ణమూర్తి నిరంతర నేరగాడుగా పేర్కొంటూ తక్షణమే చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు. గత జనవరిలో కూడా ప్రభుత్వం రాసిచ్చినప్రసంగం కాదని సొంతంగా చేసిన ప్రసంగంపై శివాజీ కృష్ణమూర్తి ధ్వజమెత్తారు. గవర్నర్ తన ప్రసంగంలో అంబేద్కర్‌ప్రస్తావనను తీసుకురాలేదని మండిపడ్డారు. ఇదే వైఖరితో ఉంటే తాను ఆయనపై ఎందుకు దాడిచేయకూడదని ప్రశ్నించారు. గవర్నర్ రవి కాశ్మీర్‌కు వెళ్లితే అక్కడకు మేం ఉగ్రవాదులను పంపిస్తామని, వారే ఆయన్ను చూసుకుంటారని చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో బిజెపి, డిఎంకెలమధ్య తీవ్ర వాగ్యుద్ధమే జరిగింది. దీనితో శివాజీని పార్టీనుంచి సస్పెండ్‌చేసింది. ఈసారి పార్టీ ఆయన్ను బహిష్కరిస్తున్నట్లుప్రకటించింది.

# ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి



**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ) జూన్ 18, ప్రభా తవార్త:** సినిమా ఇండస్ట్రీలో నృత్య దర్శకునిగా ఎన్నో సినిమాలకు వ్యవహరించిన రాకేష్ మాస్టర్ ఆదివారం సికింద్రాబాద్ ప్రాంతం లోని గాంధీ ఆససుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు 15వందల సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన ఆయన ఎంతో మంది జూనియర్స్‌కి సిని రంగంలో నృత్య దర్శకునిగా శిక్షణనిస్తూ వారు ఇండస్ట్రీలో నిలబడేలా కృషిచేశారు. 2002లో బోరబండలోని సైట్ 3 శివగంగానగర్‌లో ప్రభుత్వం నిర్మించిన గృహసముదాయంలో ఇంటిని కొనుగోలు చేసుకుని నివసిస్తూన్నాడు. ఇతని భార్య పేరు లక్ష్మీ, కొడుకు రాజేష్, కూతురు రిషికా లతో కలిసి ఉంటున్నాడు. ఇతనికి సినీ రంగంలో ఎంతటి వారినైనా విమర్శించడం వెన్నతో పెట్టిన విద్య, ఇటీవల విశాఖ పట్నంలో ఓ ప్రవేటు యార్డ్ ఫీలిం షూటింగ్ కోసం వెళ్ళి ఆదివారం నగరానికి చేరుకోగా అప్పటికే అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నం చేసినప్ప టికి ఆరోగ్యం సహకరించక ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన పార్థివ దేహం బోరబండలోని స్వగృహానికి తరలించారు. అతని అభిమానులు బంధు మిత్రులు పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-88

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, జూన్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,480 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,660 మంది కోలుకోగా 1925 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,895 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 81,69,654కి చేరగా,80,20,959మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలుకోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,858కి చేరింది.అందులో 68,33,790 మందికోలుకున్నారు.71,938మంది మరణించారు.

# రెజ్లర్ల నిరసన ప్రదర్శనను నీరుగారుస్తున్న బిజెపి నేతలు బబిత ఫొగట్, తిరథ్ రాణా

## ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షిమాలిక్




**న్యూఢిల్లీ, జూన్ 18:** బిజెపి నాయకురాలు, మాజీ కామన్‌వెల్త్ గేమ్స్ స్వర్ణపతక విజేత బబిత ఫొగట్ తమ నిరసన ప్రదర్శనను బలహీనపరచడానికి స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ రెజ్లర్లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ ఆదివారం ఆరోపించారు. తొలుత జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడానికి బబిత, మరొకరు బిజెపి నాయకుడు తీరథ్‌రాణా అనుమతి తీసుకున్నారని, ఆ తర్వాత రెజ్లర్ల ప్రదర్శనను నీరుగార్చేలా వ్యవహరిస్తూ ఈ చోటు రాజకీయ పార్టీలు, నాయకులు తమ నిరసన ప్రదర్శనలు చేయడానికి ఉద్దేశించినదని అంటూ పనికిరాని సలహాలు ఇవ్వడం మొదలుపెట్టారని ఆరోపిస్తూ సాక్షి మాలిక్, ఆమె భర్త సత్యవర్త్ కేడియన్ శనివారం ఆన్‌లైన్ విడియో పోస్టు చేశారు. రెజ్లర్లను తొలుత నిరసన ప్రదర్శన చేయడానికి బిజెపి నాయకుడు తీరథ్‌రాణా, బబిత ప్రేరేపించారని, అయితే ఆ తర్వాత వారే రెజ్లర్ల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా, వారిని బలహీన పరిచేలా వ్యవహించారు. పైగా రెజ్లర్లు దేశానికి ఎంతో గౌరవం తెచ్చారని, అలాగే క్రీడాకారులపై బిజెపికి అపారమైన గౌరవం ఉందన్నారు. తాను కూడా వారిని ఎంతో గౌరవిస్తానని, తాను సర్వదా క్రీడాకారులకు మద్దతుగా ఉంటానని ఒక విడియోలో అన్నారు. పదవీ విరమణ చేయనున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రెజ్లర్లను లైంగికంగా వేధించారని, ఆయనను అరెస్టు చేయాలని అగ్రశ్రేణి రెజ్లర్లు సాక్షిమాలిక్, వినేశ్ ఫొగట్, బజరంగ్ పునియా డిమాండ్ చేశారు. రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయడానికి అక్కడి పోలీసుస్టేషన్ నుంచి బబిత, రాణా అనుమతి తీసుకున్నట్లు సత్యవర్త్, సాక్షి ఓ లేఖలో తెలిపారు. ఆదివారం సాక్షిమాలిక్ సామాజిక మాధ్యమాల్లో ఓ ట్వీట్ చేస్తూ.. తీరథ్ రాణా, బబిత ఫొగట్ మొదట రెజ్లర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం వారు తమ స్వార్థం కోసం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిసు_న్నారని ఆరోపించారు. అయితే సాక్షి ఆరోపణలను రాణా తోసిపుచ్చారు.

# మన్ కీ బాత్ ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రధాని మోడీ ఒక్కరే: ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూన్ 18 ప్రభాతవార్త:** మన్ కీ బాత్' ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రపంచంలోనే ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ పార్టీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారంరో మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ 102వ మన్ కీబాత్' కార్యక్రమానికి డాక్టర్ కె.లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. 9 సంవత్సరాల తన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రజలు ఏ విధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలో వివరించే ప్రయత్నంచేశారన్నారు. మన్ కీ బాత్ ద్వారా సామాజాన్ని ప్రభావితం చేసే పలు అంశాలపై ప్రజలతో పంచుకుంటూ విద్యార్థులు, యువత, మహిళలు,రైతులకు, కార్మికులు, పెద్ద కూలీలకు ప్రతిఒక్కరికి స్ఫూర్తినికలిగించేఅంశాలనుఈకార్యక్రమంద్వారావెలుగులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

## ఇండోనేసియా ఓపెన్ విజేత

# సాత్విక్ చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్2023లో భారత పురుషుల బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు రికార్డుసృష్టించారు. గడచిన రెండేళ్లుగ ఆసూపర్ ఫామ్‌లో ఉన్న ఈ జంట మరోప్రతిష్టాత్మక టైటిల్‌ను సొంతంచేసుకున్నారు. ఇండోనేసియా ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్ 1000లో డబుల్స్ విభాగంలో ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ టైటిల్ గెలవడంతో కొత్తచరిత్ర సృష్టించారు.

ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఈభారత ద్వయం 21-17, 21-18తో ప్రపంచ ఛాంపియన్స్ మలేసియా జోడీ ఆరోన్ చియా, వూయ్‌ఇక్‌సోహ్‌పై వరుసెట్లలో గెలిచి టైటిల్ సొంతంచేసుకున్నారు. ఆడింది రెండు మ్యాచ్‌లే అయినా గెలుపు కోసం రెండు జట్లు కూడా తీవ్రంగాపోటీపడ్డాయి. పోటీపడి మరీ పాయింట్లు సాధించారు. కీలక సమయాల్లో స్మాష్ షాట్లు, డ్రాప్‌షాట్లతో పాటు సమర్థవంతమైన డిఫెన్స్‌ను ప్రదర్శించిన భారత జోడీ వరుసగేమ్‌లలో విజయం అందుకుంది. ఇండోనేసియా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో భారత్‌కు ఇది తొలి టైటిల్.సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ద్వయం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం నెగ్గిన నెలరోజుల తర్వాత ఇండోనేసియా ఓపెన్ టైటిల్‌ను కూడా చేజిక్కించుకోవడం విశేషం.

కాగా సాత్విక్‌చిరాగ్‌జోడీ, క్వార్టర్‌ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌జోడీ, టాప్‌సీడ్ ఫజర్ ఆల్ఫీఇయాన్ మహ్మద్‌రియాన్ ఆర్దియాంతో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సీజన్‌లో సాత్విక్‌చిరాగ్‌జోడీ స్విస్ ఓపెన్, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి స్వర్ణపతకాలు సాధించగా మలేసియా ఓపెన్‌లో సెమీఫైనల్‌వరకూ చేరారు. గత ఏడాదిజరిగిన బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌గేమ్స్‌లో స్వర్ణం కూడా సాధించింది. థామస్‌కప్ స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకాలను చిరాగ్‌శెట్టి,సాత్విక్‌సాయిరాజ్‌లు సాధించారు. అలాగే సూపర్ 300 సయ్యద్‌మోడీ, సూపర్500 థాయిలాండ్ ఇండియా ఓపెన్, సూపర్ 750 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లుసాధించారు. ప్రస్తుతంపురుషుల డబుల్స్ విభాగంలో ఇద్దరూ అద్భుతఫామ్‌లోఉన్నారు. ఈసారి జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణమే లక్ష్యంగా కొనసాగుతున్నారు.

## కంగారూలకు కంగారు పుట్టించిన ఇంగ్లీష్ టీమ్

### మూడోరోజు ఆటముగిసే సమయానికి ఏడు పరుగులు ఆధిక్యం

**ఎడ్జ్‌బాస్టన్(లండన్):** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టుదే ఇప్పటివరకూ పైచేయిగా ఉంది. ఆస్ట్రేలియా లోయర్ ఆర్డర్ విఫలం కావడంతో ఇంగ్లండ్‌కు ఏడుపరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు ఐదు వికెట్ల నష్టానికి 311 పరుగులతో మూడోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 386 పరుగులకు ఆలౌట్ అయింది. షార్ట్‌బాల్ వ్యూహంతో కంగారూలకు ఇంగ్లీష్‌జట్టు కంగారుపుట్టించింది. ఆండర్సన్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. 52 పరుగులతో ఉన్న కేరో మరో 14 పరుగులు జోడించి 66 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఎదురుదాడితో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశాలు కనిపించాయి. అయితే ఈపరిస్థితుల్లో రాబిన్‌సన్ బౌలింగ్‌లో చెత్తషాట్ ఆడిన ఉస్మాన్‌ఖవాజా 144పరుగులుచేసి వెనుదిరిగాడు. 372 పరుగులవద్ద ఖవాజా ఔట్‌కాగానే మరో 14 పరుగులకే ఆసీస్ ఇన్నింగ్స్‌ముగిసింది. అయితే ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 62 బంతుల్లో 38 పరుగులుచేసిరాణించాడు. కమిన్స్ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లుకూడా ఉనానయి. మూడు సిక్సర్లు బాదడంద్వారా 1930నాటి ఓ రికార్డును సమంచేసాడు. యాషెస్ సిరీస్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మాజీ ఇంగ్లండ్‌కెప్టెన్ పెర్సీ చాంప్‌మన్ రికార్డును కమిన్స్ సమంచేసాడు. 1930లో లార్డ్స్‌లోజరిగిన టెస్టులో ఛాంప్‌మన్ మూడు సిక్సర్లు కొట్టాడు. ఆ రికార్డును కమ్మిన్స్ ఇపుడు సమంచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో అతిథ్య ఇంగ్లండ్‌కు ఏడుపరుగులు ఆధిక్యం లభించడంతోప్రస్తుతానికి మ్యాచ్ గెలిచేందుకు ఇరుజట్లకు సమాన అవకాశాలున్నాయి. ఆటకు మరో రెండున్నరోజులు మిగిలే ఉండటంతో తొలి ఇన్నింగ్స్ తరహాలోనే ఇప్పుడు కూడా ఇంగ్లీష్ బ్యాటర్లు దూకుడుగా ఆడతారా అనేది ఆసక్తిగా ఉంది.



## కింగ్ కోహ్లీ రూ.1000 కోట్లకు అధిపతి

**ముంబయి:** రన్‌మెషీన్, కింగ్‌కోహ్లీ ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న క్రికెటర్. ఆటోలోనే కాదు సంపాదనలో కూడా ఆతడికి ఆతడే సాటి. ఇన్‌స్టాలోనే ఆతడికి 252 మిలియన్లకుపైగా ఫాలోవర్లుఉన్నారు. ఇక ఈ ఆటగాడి నికర ఆస్తులు వెయ్యికోట్లపైనే ఉంటాయి. స్టాక్‌గ్రో అనే కంపెనీ గణాంకాలప్రకారం ఆతడి నికర ఆస్తులవిలువ 1050 కోట్లు అని తెలిపింది. అంతర్జాతీయ క్రికెటర్ల ఆదాయం పరంగాచూసుకున్నా ఇదే ఎక్కువ. కోహ్లీకి టీమిండియా ఎప్లస్ కాంట్రాక్టు ద్వారా బిసిసిఐనుంచి రూ.ఏడు కోట్లువ స్తాయి. ప్రతి టెస్టుకు రూ.15 లక్షలు,వన్డేకు రూ.ఆరులక్షలు, టి20 మ్యాచ్‌కు రూ.3 లక్షలుచొప్పున అందుతాయి. ఇక ఐపిఎల్ ద్వారా ఆర్సీబీ జట్టుకు ఆడటంద్వారా ఆతడు ఏడాదికి రూ.15 కోట్లు ఆర్జిస్తాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.